Volume VII - Issue II
Feb 2024

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



## ప్రేమను క్రియలలో చూపుదాం!

# కార్యరూపం

"నేను ఆకలిగొంటిని మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పిగొంటిని నాకు దాహమిచ్చితిరి, పరదేశినైయుంటిని మీరు నన్ను చేర్చుకొంటిరి."

"దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి రోగినైయుంటిని నన్ను చూడవచ్చితిరి, చెరసాలలో నుంటిని, నా యొద్దకు వచ్చితిరి అని చెప్పును." - మత్తయి 25:35-36

విశ్వాసం ముఖ్యమని మనందరికీ తెలుసు, కానీ విశ్వాసం మాత్రమే సరిపోదు. మనం మంచి పనులు చేస్తూ మన విశ్వాసాన్ని ఆచరణలో పెట్టాలి. "క్రియలు లేని విశ్వాసం మృతం" (యాకోబు 2:17).

అనేకసార్లు మనం అవసరాల్లో ఉన్న వారిని చూస్తాం. కానీ కాసింతైన సాయం చేయం. సాయం చేయాలని తపన, విశ్వాసంతో సాయం చేస్తూ ముందుకు వెళ్లిన దైవజనులు ఎంతోమంది మన తరంలోనూ ఉన్నారు. అలాంటి వారిలో బాబ్ పియర్స్ ఒకరు.

ఆయన తన జీవితాన్ని ఇతరులకు సహాయం చేయడానికి అంకితం చేసిన నిజమైన దైవభక్తి గల వ్యక్తి. ఆయన చైనా వెళ్ళినప్పుడు, ఓ విద్యార్థినీ డబ్బులు లేక చదువు ఆపేస్తున్నానని చెప్పినప్పుడు చలించిపోయాడు. తన దగ్గర ఉన్నవన్నీ ఇచ్చి మరి ఆ అమ్మాయి చదువుకు ప్రోత్సహించాడు. ఎంతో డబ్బు ఉండి కాదు, విశ్వాసంతో ఇచ్చాడు. అదే క్రమంలో 'వరల్డ్ విజన్' సంస్థ ఆవిర్భవించింది. బాబ్ దేవునికి ప్రార్థించాడు, "తన హృదయాన్ని "దేవా ఏ ఏ విషయాలలో నీ హృదయం పగులుతుందో ఆయా విషయాలలో నా హృదయం కూడా పగలనిమ్ము" అని ప్రార్థించాడు మరియు దేవుడు అతని ప్రార్థనకు సమాధానం ఇచ్చాడు.

బైబిల్ ప్రకారం, మనం కేవలం దేవుని నమ్మడం మాత్రమే కాదు, సత్క్రియలు చేయడానికి రక్షింపబడ్డాం (ఎఫెసీ 2:10). దేవుడు మరియు ఇతరుల పట్ల మనకున్న ప్రేమను చూపించే క్రియలతో మన విశ్వాసం కూడా ఉండాలి. మనం మంచి పనులు చేసినప్పుడు, మనం ప్రపంచంలోఆయన వెలుగును ఈ లోకంలో వెదజల్లుతాం. గొప్ప విషయమేమంటే ఏమిటంటే, దేవుని కోసం మనం చేసే ప్రతి మంచి పనికి దేవుని ఆశీర్వాదం తప్పకుండా ఉంటుంది.

కాబట్టి, ఇవన్నీ మనకు ఏమి తెలియజేస్తున్నాయంటే మన విశ్వాస జీవితం, 'క్రియలతో కూడిన ప్రేమ'తో ఉండాలి. మనం ఎవరినైనా అవసరంలో చూసినప్పుడు, బాబ్ పియర్స్ చేసినట్లుగానే మనం కూడా సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలి. మనకు మార్గనిర్దేశం చేయమని మరియు ప్రపంచంలో మార్పు తెచ్చే శక్తిని ఇవ్వమని దేవుడిని అడగాలి. పరిశుద్ధాత్మ సహాయంతో, విశ్వాసం మరియు క్రియలను కలిగి ఉండటం అంటే ఏమిటో మనం నిజంగా అర్థం చేసుకోవచ్చు. కాబట్టి, మన మంచి పనుల ద్వారా యేసు ప్రేమను చూపిస్తూ ఆయన చేతులు, కాళ్లుగా ఉందాం. అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకనుగ్రహించును గాక! ఆమెన్!

- దాసరి రాజేష్,
స్టేట్ సెక్రటరీ

విద్యార్థి UESI తెలంగాణ వెలుగు
Volume VII - Issue II, Feb 2024
A publication of the UESI Publication Trust, Telangana Branch

# విషయ సూచిక


మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడంలో ప్రేమ యొక్క శక్తి 4
ప్రేమ కలిగియుండుటకు ప్రయాస పడుదాం! 7
ప్రేమ మార్గం 12
వాయిదా వేయడం... 14
ది గ్రీన్ ప్రిన్స్ – మొసాబ్ హసన్ యూసఫ్ 16
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 20
పోరాటం 23



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad


## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388

**Note:**
**This account is only for VV & Literature purchases**

**MARCH THEME:**
**SPIRITUAL STRONG HOLDS**

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## Love In Action

I might be a great Communicator
But without Love I am just a big noise
I might be a cutting edge Scientist
But without Love I am just a big bang
I might be a very religious man
But without Love I am a hypocrite
I might be a well known philanthropist
But without Love it amounts to nothing
I might become a 'Martyr for the Cause'
But without Love I have wasted my Life.

(This poem is based on an extract from a letter written by the Christian Philosopher Paul of Tarsus - in AD 52 - to the Christian Community in Corinth; a Greek city and capital of the Roman Province of Achaia.)

**- John Knight**

**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**



# మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడంలో ప్రేమ యొక్క శక్తి

ప్రేమను గూర్చి రాయని కలం, వర్ణించలేని కవి లేడంటే అతిశయోక్తి కాదేమో! ప్రేమకు గుర్తుగా స్మృతి చిహ్నాలు నిర్మించిన వారు కొందరైతే, మారణ హోమం సృష్టించిన వారు మరికొందరు. అది ప్రేమో, మరేదో కానీ ప్రపంచానికి "ప్రేమ"గా మాత్రమే పరిచయం చేయబడింది. ప్రేమను కొందరు రెండు అక్షరాలుగా చిత్రీకరిస్తే, మరి కొందరు వర్ణించలేని అనుభూతులుగా మార్చారు. మరి మీరు ఏ కోవకు చెందినవారు?

## ప్రేమకు మూలం

ప్రేమే జగతికి మూలం, ప్రేమే దైవ స్వరూపం, ప్రేమే నిత్యజీవం, ఆ ప్రేమే మోక్షమార్గం. ఈ చరణంలో ప్రేమ వర్ణన అద్భుతం. దేవుడు ప్రేమ స్వరూపియైయున్నాడు (1 యోహాను 4:16). మానవాళిని యేసుక్రీస్తు ప్రేమించినట్లుగా, ప్రేమకు నిజమైన అర్థం పరిశుద్ధ గ్రంథం ఇచ్చినట్టుగా మరెవరు గాని ఏ పుస్తకము లేదా మత గ్రంథము బోధించలేదు. ఎందుకనగా ఆయనే ప్రేమ, ఆయన ప్రేమలేఖలే పరిశుద్ధ లేఖనాలు. ఇంకో మాట చెప్పాలంటే రెండు మిళితమే.

అపొస్తలుడైన పౌలు కొరింథీ సంఘానికి రాసిన ఉత్తరంలో ప్రేమను గూర్చి అనేక విషయాలు చెప్పాడు (1 కొరింథీ 13వ అధ్యాయము). మరి నేటి సమాజంలో కోపం, పగ, ప్రతీకారాం

ఎందుకు? ప్రేమ మంచి పౌర సమాజాన్ని, అందమైన ప్రపంచాన్ని నిర్మించలేదా? మరి ఎలా?

"నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు" అని (మత్తయి 22:39) అనేకమంది ప్రముఖులు తమ ప్రసంగాలలో వినిపించే సందేశం. సండేస్కూల్‌లో బాల్యము నుండి మనమందరం నేర్చుకున్న పాఠం మరియు కంఠత వాక్యం. మరి ఆచరణలో ఏది? క్రైస్తవ విశ్వాసిగా, యేసుక్రీస్తు నిజ శిష్యునిగా పాటించడంలో పరిహాసమేలా? ఇది సవాళ్ళుతో కూడిన సూటి ప్రశ్న మనందరికి.

ఇతరులను మనం ప్రేమించకుండా అవతలివారు నన్ను ఇష్టపడాలి, ద్వేషించకూడదు అని కోరుకోవడం అవివేకమే. ఈ సుందరమైన ప్రపంచాన్ని సృష్టించిన దేవుని ప్రేమను మనం ఎలా అర్థం చేసుకున్నాము? ఆ ప్రేమ మనలో, ఎదుటి వారిలో పరివర్తనను ఎలా తెస్తుంది?

## త్యాగపూరితమైన ప్రేమ

జనవరి 23,1999. భారతీయ మరియు ప్రపంచ క్రైస్తవ మిషనరీ చరిత్రలో ఒక విషమ సంఘటన. కారులో నిద్రిస్తున్న గ్రాహం స్టైయిన్స్ మరియు ఆయన కుమారులైన ఫిలిప్, తిమోతీల ను ధారాసింగ్, రవీంద్రపాల్ సింగ్‌లతో కూడిన తొమ్మిది మంది మతోన్మాదుల బృందం అత్యంత క్రూరంగా హత్య చేసింది. మనోహర్‌పూర్‌లో విధ్వంసక శక్తుల ప్రాబల్యం ఉన్నట్టు గ్రాహం స్టైయిన్స్‌కు ముందే తెలుసు. కానీ మానవాళి పట్ల ఉన్న క్రీస్తు ప్రేమ ఆయనను ఆపలేకపోయింది. సకల సౌకర్యాలు ఉన్న పాశ్చాత్య దేశం వదిలి, భాషరాని, ఆహారం, ఆహార్యం సరితూగని ప్రాంతానికి వచ్చారు. దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న కుష్టు రోగులను సహితం క్రీస్తు ప్రేమిస్తున్నాడని గ్రహించాడు. ఎంతగా అంటే తను, కుమారులు సహితం ముష్కర మూక దాడిలో చనిపోయెంతగా.

అదే సంఘటన వ్యక్తిగతంగా, కుటుంబంగా మనకు జరిగితే ప్రేమకు బదులుగా పగ, ద్వేషం, ఆవేశం తన్నుకు వస్తాయి కానీ ఆయన సతీమణి గ్లాడిస్ స్టేయిన్స్‌కి ఇవేమీ రాలేదు. వారిని చంపిన హంతకులను క్షమించమని, వారిని కూడా దేవుడు ప్రేమిస్తున్నాడని ప్రకటించారు. అంతే కాదు కుమార్తె ఎస్తేరుతో కలిసి కనీస వసతులు లేని ప్రాంతంలో, ద్వేషం నిండిన దేశంలో స్టైయిన్స్ పరిచర్యను కొనసాగిస్తున్నారు. దేవుడంటే, ఆయన సృష్టించిన మనుష్యులంటే పిచ్చి ప్రేమ కాబోలు. ఈ క్షమాపణలో షరతులులేని త్యాగపూరితమైన ప్రేమ లేదంటారా? ఆలోచించండి!

## సంబంధాలలో ప్రేమ యొక్క శక్తి

మిక్కిలి సాత్వికుడు, దేవుని ఇల్లంతటిలో నమ్మకమైన వ్యక్తి మోషే (సంఖ్యా 12:1-7). మోషే ఔన్నత్యాన్ని, ప్రభువుతో ఆయనకున్న సాన్నిహిత్యాన్ని ఓర్వలేని ఆయన సోదరుడైన ఆహారోను, సోదరి మిర్యాములు మోషేకు వ్యతిరేకముగా మాట్లాడారు. వారి మాటలు విన్న సర్వశక్తి మంతుడు, సర్వవ్యాపియైన దేవుని



కోపము రగులుకొనెను. ఫలితం మిర్యాముకు కుష్టు వ్యాధి సోకింది. కాని మోషే, దేవుని కోపాన్ని ఆస్వాదించలేదు. పైగా సోదరి పట్ల తనకున్న ప్రేమ ప్రభువు పాదాల చెంత ఎల ుగెత్తి మొఱ్రపెట్టేలా చేసింది. ఫలితం మిర్యాము స్వస్థపడింది. ప్రియ చదువరి! సాటి మనుషుల పట్ల మనకున్న ప్రేమ మేలు చేసేదిగా ఉండాలి గాని కీడును కాదు. సహోదరి, సహోదరుల పట్ల ప్రేమ ఐక్యతను తీసుకురాగలదు. అది ఎంతో మనోహరం (కీర్తన 133:1). కయీను తన సోదరుని ప్రేమించడంలో విఫలమవడమే భూమిపై జరిగిన మొదటి హత్య (ఆది 4:8) ఇలాంటివి అధిగమించడానికి, అవరోధాలైన అసూయ, స్వార్థం, ఆధిపత్య ఆలోచనల ప్రేమతో జయిద్దామా!

## యుఇయస్ఐ పరిచర్యలో ప్రేమ

70 వసంతాల యుఇయస్ఐ విద్యార్థి పరిచర్యలో విభిన్న మనస్సులు గల విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు భాగస్వాములే. ప్రేమికుల ఊసులు, ఊహలు గుసగుసలాడతాయో లేదో, వారి ప్రేమయాణంలో ఒకరినొకరు అర్థం చేసుకుంటారో లేదో తెలియదు. కానీ నడుస్తున్న విద్యార్థుల పాదాల చప్పుడుని గుర్తించి వారిని పేరు పెట్టి ప్రేమతో ఆహ్వానించే మన పితరులు ఉండటం ఈ ఉద్యమానికే సొంతమైంది. ఒకసారి డిగ్రీలో జాయిన్ కావడానికి కర్నూలుకు వెళ్తూ రైల్వే స్టేషన్ సమీపంలోని స్టాఫ్ వర్కర్ గృహానికి ప్రార్థన చేయించుకోవడానికి వెళ్లాను. అనంతరం సమీపంలో గల హొటల్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేసి బయలుదేరాను. నేను హొటల్‌కి వెళ్తుండగా అక్క నన్ను గమనించినట్లు నేను గుర్తించలేదు. మరల నేను వారిని కలిసినప్పుడు వారి ఇంటిలో బ్రేక్‌ఫాస్ట్ చేయకుండా హొటల్‌లో ఎందుకు తిన్నావని అక్క నన్ను ప్రశ్నించింది. నాకు అర్థం కాలేదు నేను ఎవరినని? భిన్న మనసులు కలిగిన విద్యార్థుల పట్ల వారికున్న ప్రేమ ఆశ్చర్యం కలిగించింది. మనలో చాలామందికి నాలాంటి అనుభవం ఉండే ఉంటుంది. అంతేకాదు సుమా! ఆధ్యాత్మిక ఒడిదుడుకులలో ప్రేమతో హెచ్చరించి అదే ప్రేమతో సరిచేసిన వాళ్ళు మరెందరో... ప్రియ చదువరి! ప్రభువు నేర్పినట్టుగా విభిన్న మనస్తత్వం కలిగిన విద్యార్థులు గ్రాడ్యుయేట్లు ఉన్న ఈ పరిచర్యలో వారిని ప్రేమతో ఆదరిద్దామా.

## హేతువు లేని ప్రేమ

“మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే” అంటాడు కార్ల్ మార్క్స్. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రదర్శించే అనురాగం, ఆప్యాయతలు (Storge) తల్లిదండ్రులు పై పిల్లలు చూపే శ్రద్ధ, ప్రేమికుల మధ్య ఒడంబడిక (Eros), స్నేహితుల మధ్య గల సాన్నిహిత్యం (Philia) ఇవన్నీ ఏదో ఒక హేతువుతో కూడిన సంబంధాలు. కానీ దేవుడు చెప్పేది, ఆశించేది అది కాదు. మన వలెనే ఇతరులను ప్రేమించమని. మార్క్స్ చెబుతున్నట్టుగా ధనమే పరమావధిగా బ్రతుకుతున్న ఈ కాలంలో మానవ సంబంధాలు క్షీణించాయనే చెప్పవచ్చు. కానీ ఒక విశ్వాసికి ఇది తగదు. డబ్బు, హొదాను బట్టి సంబంధాలు నెరిపితే, ప్రేమను కనబరిస్తే అవిశ్వాసికి మనకు పెద్ద తేడా ఉండదు.

కల్మషం లేని హృదయం కలిగి ఆప్యాయంగా పలకరించుకోవటం అలవర్చుకోవాలి, మనస్థితి, స్థాయిని బట్టి కాకుండా దీనుడవై దిగిరావాలి, శుభమని చెప్పాలి. అవసరమైతే ప్రేమతో కూడిన ఆతిథ్యమివ్వడం మర్చిపోకూడదు. ఎంతగా అంటే యేసుక్రీస్తు ప్రభువు శిష్యులు పాదాలు కడిగేంతగా (యోహాను 13:5), వారికి అతిథ్యం ఇచ్చేంతగా ప్రేమించాలి (యోహాను 21:13). అప్పుడు మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల నుండి ఆత్మీయం, ప్రేమ సంబంధాలుగా మారుతాయి.

## నిస్వార్థ ప్రేమ

మంచి సమరయుని ఉపమానం మనకు అనేక పాఠాలను నేర్పిస్తుంది. యాజకుడు, లేవీయుని ప్రవర్తన సాటి మనిషికి సహాయం చేయలేని నిస్సహాయ స్థితి. ఏమిలేని అభాగ్యుడైన సమరయుని ప్రేమ మనిషి ప్రాణం కాపాడింది. ఇతరుల పట్ల మనం చూపించే ప్రేమలో వ్యత్యాసాలు ఉన్నట్లయితే వారి శారీరక, మానసిక వేధనలను అర్థం చేసుకోలేము. గాయాలను కట్టలేము. ఎందుకనగా ప్రేమ స్వప్రయోజనం ఆశించదు (1 కొరింథీ 13:5). రక్షింపబడిన విశ్వాసిగా, క్రైస్తవ నాయకునిగా సాటి మనుషులను నిస్వార్థంతో ప్రేమిద్దాం. ఆచరణలో చూపుదాం. ఎందుకనగా, యేసుక్రీస్తు ప్రేమ మనలను పాప బంధకాల నుండి దూరం చేసింది. ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలిగింది (యెషయ 53:5).

### రిఫరెన్స్ పుస్తకాలు:

1. సజీవ దహనం – విశాల్ మంగళ్ వాడి
2. ఆయన అడుగుల్లో – ప్రొ. ఇనాక్
3. గోధుమ గింజ – పి. టి. చాందపిళ్ళ

– పి. విజయ్ కుమార్
హయత్ నగర్ జోన్, హైదరాబాద్

# ప్రేమ కలిగియుండుటకు ప్రయాస పడుదాం!



నేటి ప్రపంచంలో ఎక్కువగా ఉపయోగించే పదం ఏదైనా ఉందంటే అది "ప్రేమ". ప్రతి తరంలో సర్వసాధారణంగా వినబడే పదం. కానీ ప్రేమ అనేది ప్రజల మనస్సులలో యదార్థంగా కనబడడం లేదు. ఈ రోజున "ప్రేమ" యువతను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే "ప్రేమ" అనే రెండే అక్షరాలు ప్రపంచాన్ని శాసిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు! ఈ శీర్షికలో మానవ ప్రేమను మించిన దేవుని ప్రేమ "అగాపే" గురించి ఆలోచిద్దాం!

## 1.అగాపే ప్రేమ అంటే ఏమిటి?

'అగాపే' ప్రేమ అనేది దేవుని నుండి వచ్చే ప్రత్యేకమైన ప్రేమ. ఇది మన కుటుంబం లేదా స్నేహితుల పట్ల మనకున్న ప్రేమ లాంటిది కాదు, అది అంతకంటే పెద్దది. అగాపే ప్రేమ షరతులు లేనిది మరియు నిస్వార్థమైనది. మనం ఎవరమైనా మనందరి పట్ల దేవునికుండే ప్రేమ అది.

## 2.అగాపే ప్రేమకు హద్దులు లేవు!

మనము యేసుపై విశ్వాసముంచి ఆయనను మన హృదయాలలో అంగీకరించినప్పుడు, మనం దేవుని కుటుంబంలో భాగమవుతాం మరి యు మనం ఈ అద్భుతమైన అగాపే ప్రేమను అనుభవించగలం. ఈ ప్రేమకు హద్దులు లేవు!

### ఎ) హద్దులు దాటి చూడాలి

పరిశుద్ధాత్మ సహాయంతో, మనం మన మనస్సు యొక్క పరిమితులను దాటి చూడగలం, దేవుని ప్రేమ ఎంత విశాలమైనదో అర్థం చేసుకోవచ్చు. ఇది సమయం, వయస్సు లేదా మన స్వంత భావాలకు కూడా పరిమితం కాదు. ఇది మనం ఊహించలేనిదానికి మించిన ప్రేమ.

### బి)లోతు, ఎత్తు, పొడవు మరియు వెడల్పు

ఈ ప్రేమ ఎంత ఉన్నతమైనది? మనం దానిని కొలవలేము! ఇది సముద్రం యొక్క లోతు లేదా ఆకాశం యొక్క ఎత్తును కొల వడానికి ప్రయత్నించడం లాంటిది. దేవుని ప్రేమ



**ప్రేమ లేని పరిచర్య అర్థరహితం. ప్రేమ లేకపోతే మన మాటలు, పాటలు, ప్రెజెంటేషన్‌లు ఎంత ఆకట్టుకునేలా ఉన్నా ప్రయోజనం ఉండదు. మనం చేసే ప్రతి పనికి ప్రేమ పునాదిగా ఉండాలి.**

అనంతమైనది మరియు అది ప్రతి దిశ నుండి మనలను ఆవరిస్తుంది. అప్పుడు ఈ ప్రేమ లోతు, ఎత్తు, పొడవు, వెడల్పు అర్థమవుతుంది.

### 3. దేవుని ప్రేమను క్రీస్తులో కనుగొనగలం

దేవుని ప్రేమను అర్థం చేసుకోవాలంటే, నిత్యనిబంధన గ్రంథమైన బైబిల్‌ను సమీపించాలి.

#### ఎ) ప్రేమ పునాది

జగత్తు పునాది వేయబడక ముందే, అనంతమైన, సజీవమైన దేవుడు ప్రేమకు పునాది వేశాడు. ఆయన గొప్ప రక్షకుడు, అంతులేని ప్రేమగలవాడు. ఎఫెసీ సంఘానికి పౌలు రాసిన పత్రికలో, "జగత్తు పునాది వేయబడక మునుపు క్రీస్తులో రక్షణ ప్రణాళికను సిద్ధం చేసిన తండ్రియైన దేవుని ప్రేమను" చూడగలం (ఎఫెసీ 1:6).

ప్రేమ, క్రీస్తు రూపంలో ఈ భువియందు యందు కాలిడింది, అదెట్లనగా, ప్రేమ అనే మనస్సుకు క్రీస్తును ధరించుకొని శరీరముగా ఈ ధరణి యందు పరిశుద్ధునిగా, గొర్రెపిల్లగా ఈ మానవాళికి తండ్రియైన దేవునిచే ఇవ్వబడ్డాడు! ఇదే తండ్రి ప్రేమకు చారిత్రాత్మక రుజువుగా దేవుని ప్రేమ "కార్యరూపం దాల్చడం" స్పష్టంగా చూడగలం. ప్రేమను, క్రీస్తు ప్రభువును వేరువేరుగా చూడలేము. ఎందుకంటే, 1యోహాను 4:8 ప్రకారం, "దేవుడు ప్రేమా స్వరూపి, దేవుడు ప్రేమయైయున్నాడు" ప్రేమ దేవుని మూలంగా కలుగుచున్నది. ఆయన ప్రేమ ప్రదాత. మరో మార్గం లేదు. ఆయనలోనే ప్రేమను కనుగొనగలం. ఎందుకంటే, లోకంలోని ప్రేమ అంతా శరీరాశ, నేత్రాశ, జీవపుదంబముతో మారుమోగుతుంది. నాణ్యమైన, గాఢమైన ప్రేమకు కొలమానం "క్రీస్తే". వేరే కొలమానం లేదు. ఒక వేళ ఉంటే అది చౌకబారు ప్రేమకు నిదర్శనం!

### 4. ప్రేమతో కూడిన జీవితాన్ని గడపాలి

రక్షించబడిన క్రైస్తవుని భక్తిని, జీవనశైలిని వేరువేరుగా చూడడానికి వీలు లేదు. ఎందుకంటే, నీ జీవనశైలి నీభక్తిని ప్రతిబింబిస్తుంది. నీ భక్తి నీ జీవవశైలిని వ్యక్తీకరిస్తుంది లేక ప్రదర్శిస్తుంది.

"ప్రేమ చెప్పేది కాదు చూపించేది"
ఒక్కమాటలో చెప్పాలంటే
ప్రేమ అనేది "విశ్వాసి జీవన విధానము"

#### ఎ)ప్రేమ ఎలా ఉంటుంది?

ప్రేమ అచ్చం క్రీస్తు లాగా ఉంటుంది. ప్రేమ దేవుని దివ్యాకర్షణ. మనం దేవుని ఎరిగినప్పుడు ప్రేమతో నిండి ఉంటాము. ప్రేమ మనల్ని దేవుని దిశగా నడిపిస్తుంది. దేవుడు ఆత్మ గనుక, ఆయన ప్రేమను చూడలేకపోవచ్చు, కానీ దాని ఫలితాన్ని (రక్షణను) అనుభవించవచ్చు. దేవుని ప్రేమ ఒక త్రిభుజాన్ని సూచిస్తుంది. అందులో దేవుడు, మనం, మన పొరుగువారు ఉంటారు.

#### బి) ప్రేమలేని పరిచర్య వ్యర్థం

1 కొరింథీ 13:1-3లో పౌలు చెప్పినట్లు, "దేవదూతల భాషలతోను నేను మాటలాడినను ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు, జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను,

"ప్రేమలేనివాడనైనే" నేను వ్యర్థుడను
కాల్చబడుటకు నాశరీరమును అప్పగించినను
ప్రేమలేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు
లేదు"

కాబట్టి, ప్రేమ లేని పరిచర్య అర్థరహితం. ప్రేమ లేకపోతే మన మాటలు, పాటలు, ప్రెజెంటేషన్‌లు ఎంత ఆకట్టుకునేలా ఉన్నా ప్రయోజనం

ఉండదు. మనం చేసే ప్రతి పనికి ప్రేమ పునాదిగా ఉండాలి.

**సి)ప్రభువు చెప్పినట్లు ప్రేమించాలి**

యేసు ప్రభువు కేవలం ప్రేమగల వ్యక్తి మాత్రమే కాదు, ఆయనే ప్రేమ. మనం ఆయనను అనుసరించాలంటే, ఆయన ప్రేమించినట్లే మనం ప్రేమించాలి. సృష్టికర్త అనగా యేసు ప్రభువు నిన్ను గెలవగానికి వాడిన ఏకైక మార్గం ప్రేమ కాదంటావా? మరి మనం కూడా ఆ ప్రేమతోనే ఇతరులను గెలవాలి.

**డి) అసలు సిసలైన కొలమానం**

1 కొరింథీ 13:4–8లో, ప్రేమ యొక్క నిజమైన కొలమానాన్ని మనం గమనించగలం. ఒకసారి రక్షణకు ముందు, రక్షణకు తరవాత మనందరి ప్రేమ గ్రాఫ్ ఎలా పెరిగిందో పరిశుద్ధాత్ముడు ఇట్టే చెప్పగలడు. 1 కొరింథీ 13:4–8లో వివరించిన ప్రేమతో మన ప్రేమ సరిపోతుందో లేదో ప్రేమ ప్లేసులో నీ, నా పేరు పెట్టుకొని ఆత్మపరిశీలన చేసుకుందాం! నీ, నా మనసాక్షినే మార్కులు వేయమందాం!

ఆయన ప్రేమను అనుభవిస్తున్న నీవు నేను ఆ పై వాక్య కఢ్గంతో ఎన్ని ముక్కలయ్యామో మన మనసాక్షికే తెలుసు! లే ఇక! ఆ ప్రేమామయుని ముందు ప్రణమిల్లు, కన్నీళ్ళు విడచి ప్రార్థించు.

**ఇ)ఇతరులపై ప్రేమ చూపించాలి**

"ప్రేమ లేనివాడు దేవుని ఎరుగడు" అనే వాక్యం ఒకవైపు చెప్తుంటే, రక్షింపబడి, ఆ కలువరి ప్రేమను తెలుసుకొని "యెహోవా ఉత్తముడని రుచిచూచిన నీవే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే, ఆ ప్రేమను ప్రకటించేవాడు ఎవరు? ఆ ప్రేమను ఇంకెవరూ చూపేవారు? అసలు ఒక ప్రశ్న! మన ప్రార్థన విన్నపాల్లో... నాతోటి సహోదరున్ని, శత్రువుని ప్రేమించే శక్తి ప్రసాదించి, ఆ అమూల్యమైన ప్రేమను చూపించడానికి నాకు, మనకు పంచిపెట్టమని ప్రేమకు ఆధారమైన ప్రభువుని మనస్ఫూర్తిగా అడిగావా? లేక నీ, నాలో ఉన్న 'నా' స్వభావంతో పోటీ పడలేక, చివరకు పరిశుద్ధాత్ముని గద్దింపును కూడా సున్నితంగా తొక్కిపెడుతున్నావేమో? పరిశుద్ధాత్ముని దు:ఖపరిచి 'ప్రేమ' అనే గొప్ప ఆత్మఫలాన్ని ఈ లోకంలో రుచిచూడకుండానే ఎత్తబడతావేమో సరిచేసుకో. స్వచ్ఛందంగా, నీకు నేనే ఆ ప్రేమ అనే వరాన్ని

**స్వపరీక్ష**

| ప్రేమ | నేను |
|---|---|
| ప్రేమ దీర్ఘకాలం సహించును | సహించలేకపోయాను/సహిస్తున్నాను |
| ప్రేమ దయచూపించును | దయచూపించలేకపోయాను /చూపించగలుగుతున్నాను |
| ప్రేమ మత్సరపడదు | మత్సర పడ్డాను/మత్సర పడలేదు |
| ప్రేమ డంబముగా ప్రవర్తించదు | ప్రవర్తించాను/ప్రవర్తించలేదు |
| ప్రేమ ఉప్పొంగదు | ఉప్పొంగుతున్నాను/ఉప్పొంగలేదు |
| ప్రేమ అమర్యాదగా నడువదు | నడిచాను/నడవలేదు |
| ప్రేమ స్వప్రయోజనం విచారించదు | స్వప్రయోజనం చూసుకున్నా/చూసుకోలేదు |
| ప్రేమ త్వరగా కోపపడదు | కోపపడలేదు/కోపపడ్డాను |
| ప్రేమ అపకారమును మనస్సులో ఉంచుకోదు | మనసులో ఉంచుకున్నా/మనసులో ఉంచుకోలేదు |
| ప్రేమ సత్యమందు సంతోషించును | సంతోషపడుతున్నా/లేదు |
| ప్రేమ అన్నింటినీ కప్పును | వేలెత్తి చూపుతున్నా/అన్నింటినీ కప్పుతున్నా |
| ప్రేమ అన్నింటినీ నమ్మును | నమ్మలేకున్నా/నమ్ముతున్నా |
| ప్రేమ అన్నింటినీ నిరీక్షించును | నిరీక్షణలేదు/నిరీక్షిస్తున్నా |
| ప్రేమ అన్నింటినీ ఓర్చును | ఓర్చుకోగలిగాను/లేదు |
| ప్రేమ శాశ్వతకాలముండును | శాశ్వతంగా ప్రేమించలేకున్నా/ప్రేమిస్తున్న |

నీ, నా ఆత్మలో కుమ్మరించమని మరొక్కసారి మొరపెడదాం!

### 5. క్రియతోను, సత్యముతోను ప్రేమించాలి

1 యోహాను 3:18 సెలవిచ్చినట్లు "చిన్న పిల్లలారా, మాటతోను, నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము". ఈ వచనం ప్రకారం, మనం ప్రేమ గురించి మాట్లాడడమే కాదు, దానిని మన క్రియల ద్వారా చూపించాలి. కాబట్టి యథార్థ హృదయం కోసం ప్రార్థిద్దాం! ప్రభువు మనకు ముందుగా నడిచిన గొప్ప మాదిరిగా ఉన్నాడు.

#### ఎ)లోకము మనలను ఎందుకు ద్వేషిస్తుంది

ఈ ప్రేమ విషయంలో ఒక గొప్ప రహస్యం చెప్తున్నాడు. "సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించిన యెడల ఆశ్చర్యపడకుడి. ఎందుకనగా మనము మరణం (నరకం) నుండి జీవమునకు (స్వర్గంలోకి) దాటి ఉన్నాము కనుక మునుపటి వలే ఇప్పుడు అపవాది సంబంధులు కారు" (1 యోహాను 3:13). గనుక, అపవాది సంబంధులు అనగా క్రీస్తును ఎరుగని వారు, విశ్వసించని వారు (నరక సంబంధులు) స్వర్గ సంబంధుల ను ద్వేషించడంలో ఆశ్చర్యం లేదని స్పష్టమైనది గనుక ప్రేమను ప్రేమతోనే (క్రీస్తు) జయించాలి. అందుకు గొప్ప అభ్యాసం ఆవసరం, త్యాగం కూడా అవసరమే, సిద్ధంగా ఉండాలి.

#### బి) ప్రేమ తాగ్యం

మనము ఆయన ద్వారా జీవించునట్లు తన అద్వితీయ కుమారుని లోకమునకు పంపెను, కాబట్టి ఒక్క విశ్వాసి మాత్రమే "అగాపే" ప్రేమను చూపించగలడు. ఇక వేరే గత్యంతరం లేదు, క్రీస్తు ఎన్నుకున్న సిలువ మార్గం తప్ప. వేరే సులువైన మార్గం లేదు. అందుకే దేవుడు అన్ని ఆజ్ఞల కన్నా పైన ఈ ప్రేమ అనే ఆజ్ఞను నీకిచ్చాడు.

#### సి) ప్రేమను పంచడంలో మన పాత్ర

వెలుగులో ఉన్న నీవు, నేను ప్రేమను వెల్లడిచేయకపోతే చీకటిలో ఉన్నవారు ఏలాగు చూడగలరు? కనుక విశ్వాసులమని ముద్రింపబడిన నీవు, నేను మాత్రమే ఆ "అగాపే " ప్రేమను నీచుట్టూ కొట్టుమిట్టాడుతున్న వారికి చూపించగల వు. నీవే ఏకైక సాధనము ప్రభువుకు!

#### డి) ప్రేమతో కూడిన జీవితం జీవించాలి

ప్రేమ గురించి మాట్లాడటం మాత్రమే కాదు, వాస్తవానికి ఆ విధంగా జీవించాలి. తోటి విశ్వాసితో, అవిశ్వాసితో సరిచేసుకో. నీ ఎత్తు పల్లాలు చదును చేసుకో. "ఇక జీవించు వాడను నేను కాదు ప్రభువే" అనే పౌలు లాగా ఆశించాలి. ఈ లోకంలో ఉన్నప్పుడే పరలోక ప్రేమ ఆనందాన్ని స్పృశించాలి. అప్పుడే కదా ప్రభువు నిన్ను ఎందుకు ప్రేమించమని ఆజ్ఞపించాడో, మథర్ థెరీస్సా లాగా ఆకాశంలో నిజమైన ప్రేమ తారలా వెలుగొందేది!

### 6. ముగింపు

ప్రేమ శ్రేష్ఠమైనది. ఎందుకంటే ఈ భూమి మీద నుండి నిత్యత్వంలోకి తీసుకొని వేళ్లే శ్రేష్టమైన స్వాస్థ్యం ఏదైనా ఉందంటే అది 'అగాపే ప్రేమ'. నిత్యత్వంలో కూడా యుగయుగములు మనతో నిలిచేది. అందుకే ప్రేమ శాశ్వతమైనదిగా బైబిలు వెల్లడిస్తుంది.

యేసు ప్రభువు తన ముప్పై మూడున్నరేళ్ల జీవితంలో ప్రేమ గురించి ఎంతో నేర్పించాడు. మనం అనుసరించడానికి ఆయనే ఉదాహరణ. ఇతరులను ప్రేమించడంలో మనం పరిపూర్ణంగా ఉండకపోవచ్చు. ఎందుకంటే, మనుష్యులందరు బలహీనమైన ప్రేమగలవారే, లేక ఆ ప్రేమలో ప్రయాసపడుతున్న వారే. పరిపూర్ణత ఆశించుట వల్ల నిరుత్సాహం తప్పదు.

సమస్తాన్ని సృష్టించిన ప్రభువు శిష్యుల పాదాలను తన "అరచేతిలో ఉంచుకొని కడిగాడే!" నీకు నాకు ఆ ప్రేమను రుచి చూపించడానికి సర్వశక్తిమంతుడై యున్నాడు. ఇక దేనికోసం, ఎవరికోసం ఇంకా నీ ఎదురుచూపు. లెమ్ము! ఉన్న కొద్ది దినాలైన ఆసలైన, సిసలైన ప్రేమను కనపరుద్దాం.

ఈ భువియందు మాత్రమే నిరీక్షణ, విశ్వాసం అవసరం! నిత్యత్వంలో, ప్రేమే మనతో యుగ యుగములుండేది కనుక మన ప్రేమ అనేకుల హృదయాలను క్రీస్తువైపు కదిలించే ప్రేమ దీపంగా ఉండాలని ప్రార్థిద్దాం.

– దోరకొండ అనిల్‌కుమార్,
బిహెచ్ఇయల్ జోన్, హైదరాబాద్

# ఫిబ్రవరి'24 పజిల్ - హోషేయ గ్రంథము (4-6 అధ్యాయాలు)


1. ఇశ్రాయేలు పాపాల కారణంగా దేశము ఏమి చేస్తుందని దేవుడు?
2. ఇశ్రాయేలీయులతో ఎవరు కూలునని దేవుడు చెప్పాడు?
3. యాజకుల అధిక పాపమును బట్టి దేవుడు దేనిని నీచస్థితికి మార్చును?
4. యాజకులు దేనిని ఆహారముగా చేసికొందురు?
5. యెహోవాను లక్ష్యపెట్టుట మానిరి గనుక భోజనము చేసినను ఏమి కలుగదు?
6. ఇశ్రాయేలీయులకు దేని ద్వారా సమాధాన మివ్వబడునని హోషేయ చెప్పాడు?
7. యాజకులు, రాజసంతతివారు దేని మీద ఉరిగా ఉన్నారు?
8. ఎఫ్రాయిమూ దేని వైపు మళ్ళినాడని దేవుడు చెప్పాడు?
9. ఎఫ్రాయిము వారు దేనిలో చిక్కుపడి తొట్రిల్లు చున్నారు?
10. శిక్షా దినమున ఏ గోత్రం పాడైపోవును?
11. అయన యూదా వారికి ఎలా ఉంటానని దేవుడు చెప్పాడు?
12. ఎఫ్రాయిము తాను రోగియైయుండుట చూసినప్పుడు ఎవరిని ఆశ్రయించాడు?
13. ప్రభువు దగ్గరకు తిరిగి వచ్చిన వారు రెండు రోజుల తర్వాత దేవుడు ఏమి చేస్తాడని చెప్పాడు?
14. బలిని కంటే దేవుడు ఏమి కోరుకున్నాడు?
15. ఎవరు నిబంధన మీరినట్లు వారు దేవుని యెడల విశ్వాస ఘాతకులై ఆయన నిబంధనను మీరారు?

## Book Review

Our success, fulfillment, and happiness depend on our ability to relate to people effectively. It is in our hands whether we win or lose.

One of the greatest joys in my life is being a people person. However, I have always struggled with knowing how to win people over. This book has spoken to me about the art of winning people over. First and foremost, we need to encourage, appreciate, forgive, listen to, and understand yourselves. We should never underestimate the value of a single person and should never take advantage of people. We want others to forgive us, listen to us, and understand us.

This book consists of 11 chapters, each providing valuable insights on how to win people over for Christ. It emphasizes the importance of focusing on God rather than our own situations and developing friendships with confident individuals. Effective leaders understand that one of their key responsibilities is to help people grow. They are willing to take risks and are motivated by understanding others' perspectives. Leaders hold themselves to a higher standard, knowing that their actions can impact others greatly.




Encouragement is the key to helping others succeed. To encourage someone, we must understand what gives people courage and what spurs them on to action. Honesty is crucial to our relationship with God, ourselves, and others. Leadership is all about inspiring others to work together as a team towards a common objective.

I have learned numerous valuable lessons from its pages. It can help you develop the qualities of an effective leader, understand and navigate difficult personalities, inspire others to achieve excellence and success, and much more!

- C Ch Nagaraju,
Nizamabad Staff



# ప్రేమ మార్గం

## క్రిస్టియన్ స్టూడెంట్స్ బిబ్లికల్ ఒడిస్సీ

క్రైస్తవ విద్యార్థులుగా, క్రీస్తు బోధనల ప్రకారం మన జీవితాలను గడపాలని దేవుడు కోరుకుంటున్నాడు. క్రీస్తు బోధనలలో నొక్కిచెప్పబడిన ముఖ్యమైన విలువలలో ఒకటి ప్రేమ. ఇది కేవలం ఒక అనుభూతి లేదా భావోద్వేగం మాత్రమే కాదు, కానీ ఇతరులను దయ, కరుణ మరియు గౌరవంతో చూసే ప్రేమ మార్గం. ఇది మన జీవితంలోని ప్రతి అంశంలోనూ ప్రతిబింబించవలసిన మౌళిక విలువ. ఇది మన స్వభావాన్ని మార్చడమే కాకుండా, కష్ట సమయాల్లో ఇతరులకు సహాయం చేయడానికి, అవిశ్వాసులైన స్నేహితులలో పరివర్తనను తీసుకుని రాగలిగే సువార్తను పంచుకోవడానికి కూడా శక్తినిస్తుంది.

**ఒక క్రైస్తవ విద్యార్థిగా ప్రేమ మార్గాన్ని ఏవిధంగా చూపవచ్చో చూద్దాం:**

### 1.ఒత్తిడి, ఆందోళనలో ఉన్న సహవిద్యార్థులకు మద్దతు ఇవ్వడం

ఈ రోజుల్లో, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిలో ఒత్తిడి, ఆందోళన సర్వసాధారణమై పోయాయి. ప్రత్యేకించి, పోటీ వాతావరణంలో బాగా రాణించాలనే విద్యాపరమైన ఒత్తిడి అయినా, గ్రాడ్యుయేషన్ తర్వాత భవిష్యత్తు లేదా వ్యక్తిగత సమస్యల వల్ల విద్యార్థులు అధిక స్థాయిలో ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారు. ఈ భావోద్వేగాలతో పోరాడుతున్న విద్యార్థులు ఒంటరితనాన్ని ఫీలవుతున్నారు. ఇది మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది.

ఇలాంటి సమయాల్లో, మూర్తీభవించిన ప్రేమతో క్రైస్తవ విద్యార్థులుగా, మనం వారి సమస్యలకు చెవిని అందించవచ్చు, వారితో కలిసి ప్రార్థించవచ్చు. వారి ఆలోచనలు, భావాలను పంచుకోవడానికి అవకాశం ఇవ్వడం వలన ఒత్తిడి, ఆందోళన నుండి ఉపశమనం పొందడానికి సహాయపడగలము మరియు వారు ఒంటరిగా లేరని తెలియ జేయవచ్చు. అదనంగా, బైబిల్ నుండి ప్రోత్సాహకరమైన మాటలను తెలియజేయాలి. “దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును” (ఫిలిప్పీ 4:6-7).

మూర్తీభవించిన ప్రేమతో క్రైస్తవ విద్యార్థులుగా, మనం వారి సమస్యలకు చెవిని అందించవచ్చు, వారితో కలిసి ప్రార్థించవచ్చు.

### 2. సువార్తను పంచుకోవడంలో చొరవ తీసుకోవడం

క్రైస్తవ విద్యార్థులుగా, అవిశ్వాస మిత్రులతో

సువార్తను పంచుకోవడం మన బాధ్యత, ఆధిక్యత. సువార్తను పంచుకోవడంలో అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి చొరవ తీసుకోవడం. అవిశ్వాస స్నేహితులు మన దగ్గరకు వచ్చి మన విశ్వాసం గురించి అడుగుతారని మనం ఆశించలేము. బదులుగా, సంభాషణను ప్రారంభించి వారితో మన విశ్వాసాన్ని పంచుకోవడానికి మనం చొరవ తీసుకోవాలి. ఇందులో భాగంగా వ్యక్తిగత సాక్ష్యాలను పంచుకోవడం, బైబిల్ స్టడీస్, చర్చి కార్యక్రమాలకు, స్నేహితుల ను ఆహ్వానించడం లేదా విశ్వాసం గురించి సంభాషణలలో వారిని నొప్పించకుండా పాల్గొనడం వంటివి చేయవచ్చు.

వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించు వాడులేకుండ వారెట్లు విందురు? అని రోమా 10:14లో అపొస్తలుడైన పౌలు చెప్పిన మాటలు ఒక ప్రేరేపిత పిలుపుగా పనిచేస్తాయి. సువార్తను పంచుకోవడం అనేది ఇతరులపై మన విశ్వాసాన్ని బలవంతంగా రుద్దడం కాదు, కానీ దేవుని వాక్యంలోని సత్యాన్ని ప్రేమగా మరియు ధైర్యంగా పంచుకోవడం అని అర్థం చేసుకోవాలి. ఇది విశ్వాసం యొక్క విత్తనాలను నాటడం మరి యు మనం పంచుకునే వారి హృదయాలలో దేవుని పనిని అనుమతించడం.

### 3. క్రీస్తు ప్రేమను ఆచరణలో చూపాలి

మాటలకు అతీతంగా, క్రైస్తవ విద్యార్థులు తమ క్రియల ద్వారా క్రీస్తు ప్రేమను ప్రదర్శించాలి. ఇతరుల పట్ల దయ, వినయం మరియు నిజమైన శ్రద్ధ చూపడం ద్వారా, సువార్త సందేశాన్ని వ్యాప్తి చేయడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించవచ్చు. 1 యోహాను 3:18లో చెప్పబడినట్లుగా, "చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము." ఈ విధానం విశ్వాసం యొక్క వంతెనలను నిర్మించడమే కాకుండా, అర్థవంతమైన సంభాషణలకు తలుపులు తెరుస్తుంది.

మనం దయగా, వినయంగా ఇతరుల పట్ల యథార్థంగా శ్రద్ధ చూపిస్తే, సువార్తను జీవించడమే కాకుండా ఇతరులను కూడా అలా చేయమని ప్రోత్సహించవచ్చు. మన క్రియలు, మాటల కంటే బిగ్గరగా మాట్లాడతాయి గనుక క్రీస్తు ప్రేమ, కరుణ యొక్క నిజమైన సారాన్ని ప్రదర్శిస్తాయి.

### 4. పనికి పునాదిగా ప్రార్థన

ప్రార్థన అనేది క్రైస్తవ విద్యార్థి జీవితంలో ఒక శక్తివంతమైన సాధనం. ఇది మనం తీసుకునే అన్ని నిర్ణయాలకు, చేసే పనులకు పునాదిగా ఉండాలి. ప్రార్థన వ్యక్తిని బలపరచడమే కాకుండా క్రీస్తు శరీరాన్ని మొత్తం బలపరుస్తుంది.

ప్రార్థన అనేది కేవలం ఒక సమయం మాత్రమే కాదు, దేవునితో నిరంతర సంభాషణ అని విశ్వాసులు గుర్తుంచుకోవడం ముఖ్యం. అందువల్ల, జీవితంలోని ప్రతి అంశంలో దేవుని నడిపింపును, బలాన్ని కోరుతూ స్థిరమైన ప్రార్థన జీవితాన్ని కొనసాగించడానికి ప్రయత్నించాలి. అలాగే, సహవిద్యార్థుల శ్రేయస్సు కోసం, సువార్తను పంచుకునే అవకాశాల కోసం, సందేశాన్ని స్వీకరించే హృదయాల కోసం ప్రార్థించాలి. ఎఫెసీ 6:18 విశ్వాసులను "అన్ని రకాల ప్రార్థనలు మరి యు అభ్యర్థనలతో అన్ని సందర్భాలలో ఆత్మలో ప్రార్థించమని" ప్రోత్సహిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రార్థనలలో అప్రమత్తంగా ఉంటూ తోటి సభ్యులందరి కొరకు, ప్రజలందరికి కొరకు ప్రార్థించాలి.

### ముగింపు

ప్రేమను ప్రధాన మౌళిక విలువగా భావించే క్రైస్తవ విద్యార్థులు ఒత్తిడిలో ఉన్న క్లాస్‌మేట్స్‌కు ఓదార్పు మరియు మద్దతును అందించడమే కాకుండా, సువార్త యొక్క పరివర్తన సందేశాన్ని పంచుకోవడంలో చురుకుగా పాల్గొంటారు. చొరవ తీసుకోవడం, క్రీస్తు ప్రేమను ఆచరణలో చూపడం, ప్రార్థనను కొనసాగించడం ద్వారా, కరుణ, విశ్వాసం యొక్క రాయబారులుగా మారవచ్చు మరియు వారి చుట్టూ ఉన్న విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేయవచ్చు.

– నల్ల కిరణ్‌కుమార్
పిహెచ్‌డి స్కాలర్, హెచ్‌సియూ
ప్రస్తుతం ఓపెడ్ (OPED) స్టూడెంట్ కమిటీ మెంబర్





# వాయిదా వేయడం...

## ఇది ఒక స్వీయ వంచన

ఒక నీటి కుండలో కప్ప సేద తీరుతుంది. కొంత సేపటికి పొయ్యి మీద కుండను వేడిచేయడం మొదలు పెట్టినప్పుడు, కుండలోని నీరు మొదట వెచ్చగా ఉన్నప్పుడు కప్ప ఆ వెచ్చదనానికి హాయిగా ఉంది. తర్వాత కుండలో వేడి ఎక్కువై నీటి ఉష్ణోగ్రత పెరగడంతో కప్ప నీటిలోనే ఉడికి చనిపోయింది.

మనం వాయిదా వేసినప్పుడు అదే జరుగుతుంది. మొదట మనకు బాగానే అనిపించవచ్చు, కానీ మనం ఎంత ఎక్కువ వాయిదా వేస్తామో అంత ఎక్కువ ఇబ్బందుల్లో పడతాం.

### 1. వాయిదా వేయడమంటే...

వాయిదా వేయడమంటే, మనం చేయాల్సిన పనిని ఆలస్యం చేయడం లేదా చేయవచ్చులే అని నిర్లక్ష్యం చేయడం.

### 2. వాయిదా - స్వీయ వంచన

విద్యార్థులు తమ పనిని చేయడానికి విసుగు, సోమరితనం లేదా అయిష్టంగా భావించినప్పుడు, వారు వాయిదా వేస్తారు. కొంత మంది ఆ పనిని తర్వాత చేయగలం అని అనుకుంటారు కానీ అనుకున్న సమయానికి పూర్తి చేయలేకపోతామనే ఆందోళన మొదలవుతుంది. ఇది ఒత్తిడి మరియు గందరగోళానికి దారితీస్తుంది. కొందరు వ్యక్తులు ఒత్తిడిని నివారించడానికి ఒక మార్గంగా వాయిదా వేయడాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, ఇది దీర్ఘకాలంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు మరియు భవిష్యత్తును కూడా ప్రమాదంలో పడేస్తుంది! “సోమరితనము గాఢనిద్రలో పడవేయును” (సామెతలు 19:15) అని బైబిల్ సెలవిస్తుంది.

### 3. అకడమిక్స్‌ను వాయిదా వేయడం వలన పరిణామాలు

సోమరియైన రైతుకి మంచి పంట లభించనట్లే, వాయిదా వేసే విద్యార్థులు తమ చదువుల్లో బాగా రాణించలేరు. మనం మన పనిని వాయిదా వేయడం ద్వారా సమయాన్ని వృథా చేసినప్పుడు, నేర్చుకోవడానికి మరియు స్కిల్స్ మెరుగుపరచుకోవడానికి మనకు తగినంత సమయం ఉండదు. ఫలితంగా, తక్కువ గ్రేడ్‌లు మరియు ముఖ్యమైన సబ్జెక్టులను కోల్పోయేలా చేస్తుంది.

కాలయాపన చేయడం వల్ల విద్యార్థులు తాము చదవాల్సిన సిలబస్‌ను చూసి నిరుత్సాహానికి గురవుతారు. వారు సమయానికి ప్రతిదీ పూర్తి చేయలేరని వారు ఆందోళన చెందుతారు, ఇది చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. ఈ ఒత్తిడి ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు, కోపం మరియు నిరాశకు దారితీస్తుంది. కొన్ని సందర్భాల్లో, కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు కూడా

చేసుకుంటున్నారు. "బద్ధకముగా పని చేయువాడు దరిద్రుడగను" (సామెతలు 10:4).

**4. స్టడీస్‌లో రాణించడానికి సమర్థవంతమైన సమయ నిర్వహణ**

సమయం విలువైనది, ముందుకు సాగే జీవనది లాంటిది. కొంతమంది విద్యార్థులు ఒకేసారి ప్రతిదీ చేయడానికి ప్రయత్నిస్తారు మరియు చివరికి సమయాన్ని వృథా చేస్తారు. అందుకే సమయాన్ని తెలివిగా నిర్వహించడం చాలా ముఖ్యం. టైమ్‌టేబుల్‌ని వేసుకొని, గడువులను పెట్టుకోవాలి. ఒక పనిని చేయుటకు నిర్దిష్టంగా టైమ్‌టేబుల్ పెట్టుకుంటే అది జరిగే అవకాశాలు పెరిగినట్టే. ఇది క్రమబద్ధంగా మరియు ఏకాగ్రతతో ఉండటానికి సహాయ పడుతుంది.

మీరు రోజంతా వివిధ పనులపై ఎంత సమయం వెచ్చిస్తున్నారో గమనించండి. కొన్ని కార్యకలాపాలలో ఎక్కువ సమయం వృథా చేస్తున్నారని మీరు గమనించినట్లయితే, వాటిని నివారించడానికి ప్రయత్నించండి లేదా వాటిపై మీ సమయాన్ని పరిమితం చేయండి. మీరు చదువుకోవడానికి రోజులో ఉత్తమ సమయాన్ని కనుగొనడం కూడా ముఖ్యం. కొంతమంది ఉదయం, మరికొందరు మధ్యాహ్నం బాగా పని చేస్తారు. మీకు ఏది పని చేస్తుందో కనుగొని దానికి కట్టుబడి ఉండండి.

**5. వాయిదాను అధిగమించడానికి వ్యూహాలు**

మీరు చదువుకోవాల్సిన సమయాన్ని వాయిదా వేయడం వల్ల అకడమిక్స్‌ను కోల్పోయే ఆవకాశముంది. చదవాలని అనిపించకపోయిన, నీవు ఆ పని చేసి తీరవల్సిందే. అదే పనిగా వాయిదా వేస్తే కెరీర్ దెబ్బతింటుంది. వీటిని అధిగమించాలంటే...

1. మిమ్మల్ని ప్రోత్సహించే మరియు మద్దతు ఇచ్చే మంచి స్నేహితులతో స్నేహం చేయండి.
2. ఒకే విధమైన లక్ష్యాలను కలిగి ఉన్న సానుకూల వ్యక్తులతో సమయాన్ని గడపడానికి ఎంచుకోండి.
3. మీ కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోండి మరియు వాటిని చిన్న పనులుగా విభజించండి.
4. మీ సంకల్ప శక్తిని, స్వీయ-క్రమశిక్షణను మెరుగుపరచడానికి పని చేయండి.
5. అవసరమైనప్పుడు మాత్రమే మీ సెల్‌ఫోన్‌ని ఉపయోగించండి మరియు ఆన్‌లైన్ వార్తలు మరియు సోషల్ మీడియా ద్వారా పరధ్యానంలో పడకుండా ఉండండి.
6. స్నేహితులు మరియు సరదా కార్యకలాపాల కోసం సమయాన్ని వెచ్చించండి, కానీ వారు మీ చదువు కోవలసిన సమయాన్ని ఆక్రమించుకోనివ్వకండి.
7. మీ లక్ష్యాల నుండి మిమ్మల్ని మరల్చగల అనవసరమైన వినోదాన్ని నివారించండి.

**6. విజయానిచ్చే అలవాట్లు**

మీరు విజయవంతం కావాలంటే, మంచి అల వాట్లను పెంపొందించుకోవడం ముఖ్యం. మీ లక్ష్యాలను సాధించడంలో మీకు సహాయపడే కొన్ని అలవాట్లు ఇక్కడ ఉన్నాయి:

1. పట్టుదలగా ఉండండి మరియు పరిస్థితులు కఠినంగా ఉన్నప్పటికీ, మీ లక్ష్యాల కోసం పని చేస్తూ ఉండండి.
2. అతిగా ఆలోచించడం మానేసి, పని చేయడం ప్రారంభించండి.
3. మిమ్మల్ని అడ్డుకునే అడ్డంకులను గుర్తించి వాటిని అధిగమించడానికి మార్గాలను కనుగొనండి.

"నీ ప్రయత్నంలో శక్తిలోపం లేకుండా కష్టపడాలి" అని దేవుడు చెప్పున్నాడు (సామెతలు 9:10).

**7. ముగింపు**

వాయిదా వేయడం సులువైన మార్గంగా అనిపించవచ్చు, కానీ అది భవిష్యత్తుకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం మరియు మంచి అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా, వాయిదాను అధిగమించి చదువులలో విజయం సాధించవచ్చు!

– రమేష్, జడ్చర్ల

# ది గ్రీన్ ప్రిన్స్ మొసాబ్ హసన్ యూసఫ్

మొసాబ్ హసన్ యూసఫ్ (అరబిక్ మారుపేరు "ది గ్రీన్ ప్రిన్స్") 1978 మే 5న జన్మించాడు. అతడు 1997 నుండి 2007 వరకు ఇజ్రాయిల్ అంతర్గత భద్రతా దళం 'షిన్ బెట్' కోసం రహస్యంగా పనిచేసిన పాలస్తీనా పౌరుడు. ఇజ్రాయేల్ సెక్యూరిటీ సర్వీస్ 'షిన్ బెట్' అతనిని హమాస్ నాయకత్వంలోని కీలక విషయాలు సేకరిచడానికి అత్యంత విలువైన వనరుగా భావించారు. యూసఫ్ అందించిన సమాచారంతో డజన్ల కొద్దీ ఆత్మాహుతి దాడులు మరియు ఇశ్రాయేలీయుల హత్యలను నిరోధించింది, అనేక హమాస్ సెల్స్‌ను బహిర్గతం చేసింది మరియు అనేక మంది ఉగ్రవాదులను వేటాడడంలో ఇజ్రాయేల్‌కు సహాయపడింది అంతేకాకుండా అతని స్వంత తండ్రి హమాస్ సహ వ్యవస్థాపకుడు షేక్ హసన్ యూసఫ్‌ను ఖైదు చేసింది.

1999లో యూసఫ్ క్రైస్తవ మతంలోకి మారి, 2007లో అమెరికా వెళ్లాడు. 2010లో సాధారణ నేపథ్య పరిశీలన పెండింగ్లో యునైటెడ్ స్టేట్స్ నందు రాజకీయ ఆశ్రయం కోసం అతని అభ్యర్థన మంజూరు చేయబడింది. 2010 మార్చిలో 'సన్ ఆఫ్ హమాస్' పేరుతో తన ఆత్మకథను ప్రచురించాడు. 2023 అక్టోబర్ 23 నాటికి అతడు అమెరికాకు చెందిన పౌరుడిగా ధృవీకరించబడ్డాడు. ఒక టివి ఇంటర్వ్యూలో అమెరికా దేశపు పౌరుడుగా అతడు చేసిన ప్రకటన వివాదాస్పదం కాలేదు.

**జీవిత విశేషాలు**

మొసాబ్ హసన్ యూసఫ్ (తరువాత జోసఫ్) జెరూసలేంకు ఉత్తరాన 10 కిలోమీటర్ల (6.2 మైళ్ళు) దూరంలో ఉన్న 'రామల్లా' అనే నగరంలో జన్మించాడు. అతని తండ్రి షేక్ హసన్ యూసఫ్, హమాస్ సహ వ్యవస్థాపకుడు, అతడు చాలా సంవత్సరాలు ఇజ్రాయేల్ జైళ్లలో గడిపాడు. అతడు ఐదుగురు సోదరులు మరియు ముగ్గురు సోదరీమణులలో పెద్దవాడు. యూసఫ్ ఎదుగుతున్నప్పుడు, అతడు ఒక గూఢచారి కావాలనుకున్నాడు. ఎందుకంటే అతనికి గల రాజకీయ పరిజ్ఞానం ప్రకారం వెస్ట్ బ్యాంక్‌లోని పాలస్తీనియన్ పిల్లల నుండి అదే ఆశించబడింది. మొదటి ఇన్తిఫాదా (ఇశ్రాయేలీయులపై పాలస్తీనియన్ల తిరుగుబాటు) సమయంలో, ఇజ్రాయేల్ సెటిలర్లపై రాళ్లు విసిరినందుకు యూసఫ్ పదేళ్ల వయసులో అరెస్టు చేయబడ్డాడు. ఆయనను ఇజ్రాయేల్ పలుమార్లు అరెస్టు చేసి జైలుకు పంపింది. తన తండ్రికి పెద్ద కొడుకుగా, అతని రాజకీయ వారసుడిగా ఎంచబడ్డాడు మరియు హమాస్ సంస్థలో ముఖ్యభాగం అయ్యాడు.

1990వ దశకం మధ్యలో ఇజ్రాయేల్ జైలులో పనిచేసిన తర్వాత తాను ఈ వెలుగు చూశానని యూసఫ్ చెప్పారు. మెగిద్దో జైలులో, హమాస్ ఖైదీలు ఇజ్రాయేల్ సహచరులను ఏరివేసేందుకు ఒక సంవత్సరం పాటు క్రూరమైన ప్రచారానికి నాయకత్వం వహించడాన్ని ఆయన చూశారు. ఆ సమయంలో హమాస్ వందలాది మంది ఖైదీలను చిత్రహింసలకు గురిచేసి చంపిందని, గోళ్ల కింద సూదులు చొప్పించడం, కాలిపోతున్న ప్లాస్టిక్‌తో కాలిపోయిన మృతదేహాల జ్ఞాపకాలను ఆయన గుర్తు చేసుకున్నారు. చాలామందికి, ఇజ్రాయేల్ ఇంటెలిజెన్స్‌తో సంబంధం లేదు. వారి అరుపుల ను ఎప్పటికీ మరచిపోలేనని చెప్పారు. "నన్ను నేను ప్రశ్నించుకోవడం మొదలుపెట్టాను. ఇజ్రాయేల్‌ను నాశనం చేసి ఒక దేశాన్ని నిర్మించడంలో హమాస్ విజయం సాధించడానికి ఈ విధంగా మన

ప్రజలను నాశనం చేస్తారా? హమాస్ క్రూరత్వాన్ని గ్రహించిన తర్వాత ఇస్లాం, హమాస్‌లపై తనకు అనుమానాలు మొదలయ్యాయని, హమాస్ తన లక్ష్యాలను సాధించడానికి పౌరులు, పిల్లల జీవితాలను ఎలా ఉపయోగించుకుంటుందో తాను అసహ్యించుకున్నానని యూసఫ్ చెప్పారు. 1996లో షిన్ బెట్ ఏజెంట్లు యూసఫ్ ను అదుపులోకి తీసుకున్నారు. జైలులో ఉన్నప్పుడు అతడు ఇన్ఫార్మర్‌గా ఉండడానికి నిర్ణయించుకున్నాడు.

## గూఢచారిగా భాద్యతలు

1997లో జైలు నుండి విడుదలైనప్పటి నుండి, యూసఫ్ హమాస్ నాయకత్వంలో షిన్ బెట్ యొక్క అత్యంత విశ్వసనీయ వనరుగా పరిగణించబడ్డాడు, అతను "ది గ్రీన్ ప్రిన్స్" అనే మారుపేరును సంపాదించాడు. ఇస్లామిక్ గ్రూప్ యొక్క పచ్చని రంగు మరియు ఉద్యమ వ్యవస్థాపకులలో ఒకరి కుమారుడిగా అతని వారసత్వం కారణంగా "ప్రిన్స్". అతడు ఇజ్రాయేల్‌కు సరఫరా చేసిన ఇంటెలిజెన్స్ అనేక హమాస్ సెల్‌లను బహిర్గతం చేయడానికి సహాయపడింది, అలాగే డజన్ల కొద్దీ ఆత్మాహుతి బాంబు దాడులు మరియు యూదులపై హత్యా ప్రయత్నాలను నిరోధించింది.

అతని ప్రేరణలు సైద్ధాంతిక మరియు మతపరమైనవి కానీ డబ్బు కోసం తాను చేయలేదని చెప్పారు. మరియు అతడు అమాయక ప్రజల ప్రాణాలను కాపాడాలని మాత్రమే కోరుకున్నాడు. అతని సహకారం గురించిన ఏ వైనా అనుమానాలను తిప్పికొట్టడానికి, షిన్ బెట్ ఒక అరెస్టు ప్రయత్నాన్ని నిర్వహించింది. అతన్ని అరెస్టు చేయడానికి ఒక ఆపరేషన్ ప్రారంబి ంచమని ఇజ్రాయేల్ రక్షణ దళాలకు చెప్పాడు. ఆపై చివరి నిమిషంలో అతడు తప్పించు కోవడానికి అనుమతించే విధంగా ఇంటెలిజెన్స్‌కు సమాచారం అందించాడు. ఆ తరువాత అతడు తన జీవితాంతం అజ్ఞాతంలోకి వెళ్ళాడు.

టార్గెట్లను చంపకూడదని, అరెస్టు చేయాలనే షరతుతోనే తాను ఇంటెలిజెన్స్ సమాచారం అందచేశానని యూసఫ్ అంటాడు. ఇది వెస్ట్ బ్యాంక్ లోని హమాస్ కమాండర్ ఇబ్రహీం హమీద్ మరియు మార్వాన్ బర్ఘౌటితో సహా అనేక మంది కీలక పాలస్తీనా నాయకుల ను నిర్బంధించడానికి దారితీసింది. 2001లో అప్పటి విదేశాంగ మంత్రి, ఆ తర్వాత ఇజ్రాయేల్ అధ్యక్షుడు షిమోన్ పెరెస్ ను హత్య చేసేందుకు జరిగిన కుట్రను యూసఫ్ భగ్నం చేసినట్లు పేర్కొన్నారు. ఒక మాజీ షిన్ బెట్ అధికారి ప్రకారం, "చాలా మంది ప్రజలు వారి జీవితాలకు అతనికి రుణపడి ఉంటారు మరియు వారికి ఆ విషయం తెలియదు." షిన్ బెట్ మాజీ డిప్యూటీ చీఫ్ గిడియాన్ ఎజ్రా మాట్లాడుతూ "అతని వంటి వందలాది మంది సహచరులు ఉన్నారు. ఆయన చేసిన పని అసాధారణమేమీ కాదు. అతడు దాని గురించి ఒక పుస్తకం రాయాలని నిర్ణయించు కున్నాడు."అయినప్పటికీ అనేక ఇతర ఇజ్రాయేల్ పౌరులు కూడా అతని పనిని ప్రశంసించారు. మే 2016 లో, న్యూయార్క్ లోని జెరూసలెం పోస్ట్ సమావేశంలో మాట్లాడుతూ, యూసఫ్ ఒక దశలో, ఇజ్రాయేల్, యునైటెడ్ స్టేట్స్, పాలస్తీనా అథారిటీ మరియు హమాస్ చేత ఏకకాలంలో పని చేస్తున్నానని మరియు జీతం పొందుతున్నానని చెప్పాడు. ఇస్లాం నాజీయిజంతో పోల్చదగినదని, దాన్ని ఓడించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## క్రైస్తవ మతాన్ని స్వీకరించుట

యూసఫ్ కథనం ప్రకారం, 1999లో ఒక బ్రిటిష్ మిషనరీని కలుసుకున్నాడు, అతడు అతనికి క్రైస్తవ మతాన్ని పరిచయం చేశాడు. 1999-2000 సంవత్సరాల మధ్య యూసఫ్ క్రమంగా క్రైస్తవ మతాన్ని స్వీకరించాడు. 2005లో టెల్ అవీవ్‌లో ఒక అజ్ఞాత క్రైస్తవ పర్యాటకుడు ఆయనకు రహస్యంగా బాప్తిస్మమిచ్చాడు. అతను 2007లో వెస్ట్ బ్యాంక్‌ను వదిలి యునైటెడ్ స్టేట్స్‌కు వెళ్ళాడు మరియు కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలో కొంతకాలం నివసించాడు, అక్కడ అతను బరబ్బాస్ రోడ్ చర్చిలో చేరాడు. 2008 ఆగస్టులో, యూసఫ్ తన క్రైస్తవ మతాన్ని బహిరంగంగా వెల్లడించాడు. హమాస్ మరి యు అరబ్ నాయకత్వాన్ని విడిచిపెట్టాడు.

తద్వారా తనను తాను ప్రమాదంలోకి నెట్టబడినాడు మరియు రామల్లాలోని తన కుటుంబం హింసకు గురి అయ్యింది. మధ్యప్రాచ్యంలో శాంతిని తీసుకురావడమే తన లక్ష్యమని యూసఫ్ పేర్కొన్నాడు. శాంతి ఏర్పడినప్పుడు తన స్వదేశానికి తిరిగి రావాలని అతడు ఆశిస్తున్నాడు.

రాన్ బ్రాకిన్ సహకారంతో రాసిన అతని ఆత్మకథ 'Son of Hamas A Gripping Account of Terror, Betrayal, Political Intrigue, and Unthinkable' మార్చి 2010లో ప్రచురితమైంది. యూసఫ్ సోదరుడు ఓవైస్ తన సోదరుడి కార్యకలాపాల గురించి వచ్చిన వార్తలను ఖండించాడు. తన గూఢచర్యం వార్తలకు ఏడాది ముందు తన కుటుంబ సభ్యులతో సమయం గడిపాడని ఓవైస్ వెల్లడించాడు. ఇజ్రాయేల్ జైలులో ఉన్నప్పుడు మోసాబ్ తండ్రి షేక్ హసన్ యూసఫ్ ఇజ్రాయేల్ కోసం గూఢచర్యం చేసినందుకు తన కుమారుడిని తిరస్కరించాడు. హమాస్ నాయకుడు ముషిర్ అల్-మస్రీ "పాలస్తీనా ప్రజలకు వ్యతిరేకంగా జరుగుతున్న మానసిక యుద్ధం" గా అభివర్ణించారు

బహిష్కరణ బెదిరింపులు మరియు రాజకీయ ఆశ్రయం కోసం యూసఫ్ చేసిన అభ్యర్థనను తిరస్కరించిన తరువాత కొంతకాలం పాటు, యూసఫ్ ను అమెరికా నుండి కూడా బహిష్కరిస్తామని బెదిరించారు. ఎందుకంటే హమాస్ కోసం పనిచేయడం గురించి అతని పుస్తకంలో ప్రకటనలు "అమెరికా నియమించిన ఉగ్రవాద సంస్థకు భౌతిక మద్దతును అందించడం" గా వ్యాఖ్యానించబడ్డాయి, అయినప్పటికీ అవి "ఆ సంస్థను బలహీనపరచడానికి ఉద్దేశించబడ్డాయి". వెస్ట్ బ్యాంక్ బహిష్కరిస్తే పాలస్తీనా అథారిటీ అతన్ని ఉరితీసే అవకాశం ఉందని యూసఫ్ తరఫు న్యాయవాదులు హెచ్చరించినప్పటికీ, 2010 జూన్ 24న షిన్ బెట్ హ్యాండ్లర్ గోనెన్ బెన్ ఇట్జాక్, శాన్ డియాగోలో జరిగిన ఇమ్మిగ్రేషన్ విచారణలో యూసఫ్ తరఫున సాక్ష్యం చెప్పడానికి తన స్వంత గుర్తింపును వెల్లడించాడు. బెన్ ఇట్జాక్ యూసఫ్‌ను "నిజమైన స్నేహితుడు" గా అభివర్ణించాడు మరియు "హింసను నివారించడానికి అతడు ప్రతిరోజూ తన ప్రాణాలను పణంగా పెట్టాడు" అని చెప్పాడు. దీని ఫలితంగా, ఇమ్మిగ్రేషన్ కోర్టు న్యాయమూర్తి రిచర్డ్ జె. బార్టోలోమీ, జూనియర్, 30 జూన్ 2010న, యూసఫ్ సాధారణ నేపథ్యాన్ని తనిఖీ చేసిన తరువాత యునైటెడ్ స్టేట్స్‌లో అతడు ఉండటానికి అనుమతించబడతాడని తీర్పు ఇచ్చారు.

### చలన చిత్రాల నిర్మాణం

నాదవ్ షిర్మాన్ దర్శకత్వం వహించి, రాసిన ది గ్రీన్ ప్రిన్స్ అనే శీర్షికతో సన్ ఆఫ్ హమాస్ యొక్క డాక్యుమెంటరీ అనుసరణ 2014 సన్డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించబడింది. ఈ డాక్యుమెంటరీ ఆడియన్స్ అవార్డును గెలుచుకుంది. ది గ్రీన్ ప్రిన్స్ ను లైవ్ యాక్షన్ ఫీచర్ గా రీమేక్ చేయనున్నారు. యూసఫ్ అమెరికాకు చెందిన నటుడు మరియు చలనచిత్ర నిర్మాత సామ్ ఫ్యూయర్ తో కలిసి రెండు చిత్రాల నిర్మాణంలో సహకరిస్తున్నారు. ఒకటి యూసఫ్ యొక్క పుస్తకం సన్ ఆఫ్ హమాస్ మరియు డాక్యుమెంటరీ ది గ్రీన్ ప్రిన్స్ యొక్క ఫీచర్ ఫిల్మ్ నిర్మాణం మరియు రెండవది, ఎనిమిదో శతాబ్దపు చరిత్రకారుడు ఇబ్న్ ఇషాక్ కథనాల ఆధారంగా ముస్లిం ప్రవక్త ముహమ్మద్ జీవితం యొక్క చారిత్రక చిత్రణ.

### ముగింపు

క్రైస్తవులుగా మన బాధ్యత తీర్పు ఇవ్వడం కాదుకానీ అందరినీ ప్రేమించడం. యేసు బైబిలు అంతటా తన ప్రేమ యొక్క సమగ్రతను మనకు చూపిస్తాడు మరియు క్రీస్తు శిష్యులంగా మన ఆచరణ ఆవిధంగా ఉండాలి. యేసు తన సమయాన్ని అన్ని రకాల ప్రజలతో గడపడానికి ఎంచుకున్నాడు (లూకా 19:1-10). తాను దేవుని కుమారుడని నమ్మని వారికి ఆయన దూరంగా ఉండలేదు. వివిధ మతాల మధ్య ఉమ్మడి విలువలు, ఆలోచనలు ఉన్నాయనేది నిర్వివాదాంశం. క్రైస్తవేతరులతో స్నేహాన్ని కొనసాగించడం వల్ల దేవుని పట్ల మనకున్న నిబద్ధతను మనం సానుకూలంగా పున:పరిశీలించుకోవచ్చు.

విభిన్న మతాలకు చెందిన స్నేహితులను

కలిగివుండడం కూడా మనపట్ల దేవుని ప్రేమకు సంబంధించిన సువార్తను తెలియజేయడానికి, యేసుకు సాక్ష్యమివ్వడానికి, ప్రజలకు క్రీస్తును పరిచయం చేయడానికి మనకు అసంఖ్యాకమైన అవకాశాలను ఇస్తుంది. కానీ ముస్లిం, యూదు లేదా మరే ఇతర మతానికి చెందిన మన స్నేహితులకు క్రీస్తును పరిచయం చేయడానికి మనం దూకుడుగా ప్రయత్నించాల్సిన అవసరం లేదు.

“నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై, మీలో ఉన్న నిరీక్షణనుగూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి” (1 పేతురు 3:15). మన విశ్వాసం గురించి మన స్నేహితులతో చర్చించాలనే ఆలోచన మనలో కొంతమందిలో భయాన్ని నింపుతుంది, కానీ ఈ వచనం ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ రకమైన సంభాషణలను మనం ఎలా ఎదుర్కోవాలో అనుభవజ్ఞులైన వారి ద్వారా తెలుసుకొని సున్నితంగా మరియు గౌరవంగా కొనసాగించాలి.

ఇస్లాం, క్రైస్తవ మతం మరియు యూదు మతం మధ్య చాలా తేడాలు ఉన్నాయి, కానీ సారూప్యతలు కూడా ఉన్నాయి. అవి ఏవైనా, మన స్నేహాల వెనుక చోదక శక్తిగా ఉండకూడదు. బదులుగా, ప్రేమ క్రైస్తవ్యానికి కేంద్రబిందువు అని గుర్తుంచుకొని మన మతాంతర స్నేహాలను పెంపొందించుకోవాలి.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)**

**– రూత్ వినయ్,**
ప్రగతినగర్, హైదరాబాద్

*********

## విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి



ప్రతి నెల ప్రార్థనాంశాలు 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.

UESI TELANGANA

## THRUST AREA FOR 2023-25

CHRIST | LIKE DISCIPLESHIP / CENTERED RELATIONSHIPS

## FOCUS AREAS FOR 2023-25

- To reach all the students with gospel using conventional methods with a special focus on Personal Evangelsim
- To nurture students as disciples in the methods employed by Jesus Christ
- To cultivate Christ centered relationships
- To sharpen the Bible study skills among the students and generate interest in doing PBS regularly and systematically
- To step in and claim premier institutions for Christ
- To encourage and develop second line leadership by giving responsibilities
- To serve and stabilize ministry in new districts

## FOCUS DISTRICTS FOR 2023-25

VIKARABAD | ADILABAD, ASIFABAD, SIRICILLA | WARANGAL (R), JANGOAN, MAHABUBABAD, MULUGU | SIDDIPET | NARAYANPET, NAGARKURNOOL



# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

1945లో కనుగొనబడిన కంప్యూటర్ రూపాంతరం చెంది పోర్టబుల్ కంప్యూటరుగా 1975 నుండి తన ప్రభావాన్ని చూపిస్తూ ఎన్నో రంగాలపై ప్రభావం చూపుతూ వస్తుంది. ఇపుడు ఆ కంప్యూటరు కాస్తా 1950 నుండి కంప్యూటర్ మెషినరీ మరియు ఇంటెలిజెన్స్‌గా 1955లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌గా వెలుగులోకి వచ్చి, చిన్న చిన్నగా అభివృద్ధి (రూపాంతరం) చెందుతూ ఇపుడు ఏకంగా మానవ రూపం (ఏఐ రోబోలు)గా రూపుదిద్దుకోని మన ముందుకు రాబోతుంది.

ఇప్పటికే కొన్ని దేశాలు కొన్ని నిర్దిష్ట పరిమితులతో వాటిని మనుషుల మధ్య పనిచేయగల కమర్షియల్ యంత్రాలుగా పర్మిషన్ తీసుకొని వాటిద్వారా పని చేయిస్తున్నారు. వాటిద్వారా కొంత సమయాన్ని ధనాన్ని కూడా ఆదా చేస్తున్నారు.

## ఏఐ వల్ల ఎన్నో రకాల ఉపయోగాలు

దైనందిన జీవితంలో స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్ హోమ్‌లు మరియు షాపింగ్ చేస్తున్న సమయాలలో మనకు సలహాలు ఇచ్చేదిగా, వ్యాపారాలలో అయితే కస్టమర్ సర్వీస్ సపోర్ట్‌గా, మార్కెటింగ్ చేసేదిగా, రిస్క్ మేనేజ్‌మెంట్ విషయాల్లో ఎన్నో రకాలుగా, అలాగే ఆరోగ్య సంరక్షణలో అయితే రోగ నిర్ధారణలో, ఔషధాల అభివృద్ధిలో, వ్యక్తిగతీకరించిన వైద్యం అందించడంలో, ఇంకా పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఎన్నో రకాలుగా ఈ కృత్రిమ మేధస్సు ఇప్పటికే ఉపయోగంలో ఉంది.

## ఈ కృత్రిమ మేధస్సు గురించి తెలుసా అంటే తెలుసనే చెప్పాలి

మనం నిత్యం ఉపయోగించే స్మార్ట్ ఫోనులు, బైకులు, కార్స్, స్మార్ట్ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఇప్పుడు తయారయ్యే ఏ ఎలక్ట్రానిక్ వస్తువైనా కూడా ఏఐ ఆధారంగానే పని చేస్తున్నాయి.

ఉదా: అలెక్సా, గూగుల్ ఆసిస్టెంట్, నావిగేషన్, ఫేస్ లాక్, డోర్ లాక్, సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, సిరి వాయిస్ అసిస్టెంట్, ఇంకా ఎన్నో ఎన్నెన్నో...

మనుష్యులంగా మనం 2+2=4 అని చిన్న చిన్న లెక్కలు అలవోకగా చెప్పగలం కానీ 4789935567+ 234569876 లాంటి కష్టమైన వాటిని అడిగినపుడు కొంతసేపు ఆగి, ఆలోచించి, కొంత సమయాన్ని తీసుకొని సమాధానం చెప్పగలం కానీ ఈ కృత్రిమ మేధస్సు (ఏఐ) అలా కాదు. ఎంతటి దానికైనా సమాదానం మిల్లీ సెకండ్లలో చెప్పగలదు.

## మానవుడు సృష్టించిన కృత్రిమ మేధస్సు (ఏఐ జ్ఞానం) మన జ్ఞానం కంటే గొప్పగా ఉంది

ఎందుకు అంటే, ఇప్పుడైతే అది (ఏఐ) మనతో 40 బాషలు మాట్లాడగల సామర్థ్యం కలిగి, 150 కంటే ఎక్కువ సబ్జెక్టుల జ్ఞానం కలిగి

ఉంది. ఇది నీకంటే నా కంటే స్పష్టంగా ఏదైనా మాట్లాడగలదు, ఏ భాషలోనైనా బోధించగలదు కాబట్టి నీ ఉద్యోగాన్ని నా ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయగలదు. ఇలా ఈ కృత్రిమ మేధస్సు రోజు రోజుకి అభివృద్ధి చెందుతూనే వుంది.

ఇంకా కొన్ని రోజుల్లో/సంవత్సరాల్లో మానవుని ప్రమేయం లేకుండానే అన్ని పనులు చేయగల కృత్రిమ మేధస్సు (ఏఐ) యంత్రాలుగా రూపొందబోతున్నాయి.

## మానవ మేదస్సును మించిన కృత్రిమ మేధస్సు (ఏఐ) దేవుని జ్ఞానాన్ని రీచ్ అవ్వగలదా?

ఏదీ ఏమైనా కూడా మానవ మేధస్సు నుండి వచ్చిన ఇటువంటి టెక్నాలజీలు ఎన్ని అయినా కూడా ఎప్పటికీ దేవుని జ్ఞానానికి సరిపోదు అనే చెప్పాలి.

సర్వశక్తిమంతుడైన, సర్వజ్ఞుడైన, సర్వసృష్టికర్త అయిన దేవుడు మనలను ఆయన స్వరూపంలో చేసినాడు. ఆయన సృష్టించిన సృష్టిని మనం చూస్తున్నపుడు ఆయన జ్ఞానం ఏంటో మనకు అర్థం అవుతుంది. "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి" అని దావీదు భక్తుడు సెలవిచ్చినట్లుగా, మానవుని సృష్టి మనుషులకే భయం కలిగించేదిగా ఉంది.

ఎందుకంటే మానవుడు సృష్టించిన ఏఐ పైననే విజయం సాధించలేక పోతున్నాడు. (ఉదా: గేమ్స్) ఇక పూర్తిగా రూపొందిన ఏఐ పై విజయం మానవునికి హాస్యాస్పదమే.

## దేవుని జ్ఞానానికి ఎప్పటికీ ఏఐ సరిరాదు, రాలేదు

దేవుడు మానవులకు స్వేచ్ఛను ఇచ్చాడు. ఏఐ పరిమితమైన ఎంపికలు చేయగలదు కానీ దాని కార్యకలాపాలు ప్రోగ్రామ్ చేసిన పారామీటర్ల ద్వారా నిర్దేశించబడతాయి.

దేవుడు భవిష్యత్తును ముందుగా తెలుసు కోగలిగిన విధంగా, కొన్ని రకాల ఏఐలు, సంభావ్యతలను లెక్కించి ధోరణులను గుర్తించ గలవు.

ఏఐ కొన్ని పరిస్థితులలో మానవులకున్న మేధస్సు కంటే ఎక్కువ సృజనాత్మకత మరియు సమస్య–పరిష్కార నైపుణ్యాలు కలిగి ఉంటుంది.

హెబ్రీ 3:4 – "ఎవరో ఒక గృహము కట్టాలి గనుక అది ఎవరో ఒకనిచేత కట్టబడినది సమస్తమును సృష్టించినది దేవుడే కదా?" ఏఐ కూడా దేవుని సృష్టి అనడంలో సందేహం లేదు. కానీ, మానవుడు దానిని ఏ విధంగా ఉపయోగిస్తాడో? సమస్తమును దేవుని సృష్టిగా భావించి నీవు ఏఐ సరిగా వినియోగించాలి.

## కృత్రిమ మేధస్సు (ఏఐ) నీకు ఎన్నో నేర్పించగలదు –చేయగలదు

ఏఐని మన భాషా పరిజ్ఞానం పెంపొందించు కోవడానికి, వ్యాసాలు ఉపన్యాసాలు సిద్ధపరచు కోవడానికి, సువార్త పనికి తగినట్లుగా సందేశాలను నేర్చుకోవడానికి, నీకు తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఇది ఎన్నో విధాలుగా చాలా ఉపయోగపడుతుంది. ఉదా: నీవు ఒక లెటర్ వ్రాయడానికి ఒక కమాండ్ ఇస్తే చాలు లెటర్ మొత్తం క్షణాల్లో వ్రాసిపెట్టగలదు.

చాట్ జిపిటి, బార్డ్ –ఏఐ, జెమిని... ఇలా ఎన్నో కృత్రిమ మేధస్సు (ఏఐ) కు సంబంధించినవి ఆన్‌లైన్‌లో ఉన్నాయి. వాటిద్వారా మనం చాలా విషయాలను నేర్చుకోవచ్చు.

పై వాటినుండి ఏ సబ్జెక్టులకు సంబందించిన విషయాలైన, జావా, పైథాన్ లాంటి కంప్యుటర్ ప్రోగ్రామ్స్ అయినా ఈజీగా నేర్చుకోవచ్చు.

## కృత్రిమ మేధస్సు (ఏఐ) వలన నష్టాలు కూడా చాలానే ఉన్నాయి

మానవుడు సృష్టించిన ఈ కృత్రిమ మేధస్సును చూసి మానవుడు ఎంతో మురిసిపోతున్నాడు. ఎందుకంటే అది నీవు ఒంటరిగా ఉన్నావనే ఫీలింగ్ పోగొట్టగలదు. నిన్ను నిత్యం ఏదో ఒక విషయంలో నిమగ్నం చేయగలదు. నీకు పాటలు పాడి వినిపించగలదు. నీతో ముచ్చటించగలదు. మానవ రూపంలో రూపొందుతున్న ఏఐ బొమ్మలు నిన్ను అన్ని విధాలుగా అప్పటివరకు సంతోష పెట్టగలదు. ఇలా మనం ఎలా చెబితే అలా చేసేవారు నీతో ఉన్నారు అన్న ఫీలింగ్ నీలో కలిగి, స్వంత వారికి, ఆత్మీయ సహవాసానికి దూరమవడం, ఎవరిని ఎక్కువగా ఇష్టపడకపోవచ్చు. మనం ఒక

రోజులో చేసే పనిని ఏఐ మిల్లియన్ సెకండ్లలో చేసే విధంగా రూపొందుతుంది. కాబట్టి, దానివల్ల ఉద్యోగాలకు కొరత ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. కృత్రిమ మేధస్సు (ఏఐ) మనం ఇచ్చే కమాండ్స్‌ని బట్టి ఎలాంటి విలువైన సమాచారాన్ని అయినా ఇవ్వగలదు. సెక్యూరిటీ సమస్యలు తలెత్తవచ్చు. ముందు ముందు దాని చైతన్యం పెరిగి ఒక యంత్రంగా తయారయ్యాక దానికి అదే సృష్టించుకోగలిగే సామర్థ్యం పొందినప్పుడు, మానవుడు దాని మేధస్సును గ్రహించలేడు అనే చెప్పాలి. కానీ, మానవులను శాసించేంతగా ఇవి ఎదిగితే మాత్రం మానవ మనుగడకు ముప్పు వాటిల్లక తప్పదు అనే సత్యాన్ని గ్రహించి వాటి సృష్టిలో అనధికారిక కమాండ్స్‌ని అదుపులో ఉంచాలి.

మానవ మేధస్సుకు మించిన జ్ఞానం, మానవుని ఆలోచనలకు సరిపోయే జ్ఞానం, నీవు అడగకుండానే నీ ఆలోచనలో ఉన్న వాటిని నీ ముందు పెట్టి నిన్ను తేలికగా పాపంలో పడేయడానికి నీ ముందుకు రాబోతుంది కృత్రిమ మేధస్సు (ఏఐ).

**దేవుడు మనకు ఆజ్ఞలు ఇచ్చినట్లుగా కొన్ని నిబంధనలను ఏఐకి మనం ఇవ్వగలగాలి**

ఆదికాండములో దేవుడు మానవులను తన స్వరూపంలో, మంచిని చేయడానికి సృష్టించాడని చెబుతుంది. ఏఐ అభివృద్ధి కూడా మానవజాతికి మేలు చేయడానికి ఉద్దేశించబడింది. పేదరికం, వ్యాధి, మరియు పర్యావరణ నష్టాన్ని ఎదుర్కోవడంలో సహాయపడాలి.

సామెతలు 4:7 "జ్ఞానము సంపాదించుకొనుటయే జ్ఞానమునకు ముఖ్యాంశము. నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము" అని బోధిస్తుంది. ఏఐ అభివృద్ధి కూడా జ్ఞానం, తెలివిని పెంపొందించడం లక్ష్యమైనప్పటికీ, అది ఎల్లప్పుడూ దేవుని మూల గుణాలైన ప్రేమ మరియు కరుణతో కలిసి ఉండాలి.

1 కొరింథి 6:19,20 – "మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" కనుక ఏఐ మనుష్యుల ఔన్నత్యం, స్వేచ్ఛ మరియు గౌరవాన్ని దెబ్బతీయకూడదు.

దేవుడు ప్రేమ, క్షమాపణ, నిజాయితీ వంటి నైతిక విలువలను మనకు ఆపాదించినట్లుగా, ఏఐ అభివృద్ధిలోనూ ఈ విలువలను పరిగణనలోకి తీసుకోవాలి మరియు నైతిక ఏఐ ఫ్రేమ్‌వర్క్‌లు రూపొందించాలి.

మానవుడు దేవునితో సత్సంబంధం కలిగియున్నట్లుగా, ఏఐ మానవులను దేవుని నుండి దూరంగా తీసుకు వెళ్లకుండా మానవులను దేవునికి దగ్గరగా తీసుకురావడానికి ఉపయోగించబడాలని మన ప్రార్థన ఉంటే మంచిది.

**ముగింపు**

ఇలా మనం దేవుని జ్ఞానానికి లోబడుతూ లోక జ్ఞానానికి బానిసవ్వకుండా, లోకంలో ఉన్నదాన్ని అవసరం నిమిత్తం వినియోగించుకుంటూ, దేవునికి ప్రియముగా, పరిశుద్ధంగా జీవిస్తూ, మనల్ని మనం గురియొద్దకే పరుగెత్తేవారిగా సిద్ధపరచుకుందామా?

**– బి మధుసూధన్‌రావు, జీడిమెట్ల**

++++++++

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించ గలరు.
2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

– విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్



# పోరాటం

శరత్ తన రూమ్ లో దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు. సమయం 12 గంటల 40 నిమిషాలు. ఈరోజు బైబిల్ స్టడీ తీసుకోవాలి. వారం మొత్తం ఆఫీసులో బాగా గజిబిజిగా గడిచింది. పెండింగ్ వర్క్స్, ఇన్స్పెక్షన్ అని తిరుగుతూ ఉండి, ఏం ప్రిపేర్ అవ్వలేదు. కనీసం ఇప్పుడైనా రెడీ అవ్వాలి అనుకున్నాడు. పోనీ బైబిల్ స్టడీ వాయిదా వేద్దామంటే, పిల్లలకి ఇబ్బంది అవుతుంది. వేరే ఎవరైనా అన్నా లేక తమ్ముడికి చెబుదామంటే, ముందే చెప్పాలంటారు. తప్పు తనదే. ఆ విషయం తనకే తెలుసు. ఇప్పటికిప్పుడు వారు ఏం చేస్తారు అని ఆలోచిస్తుండగా వాళ్ళ పాప దిగులుగా వచ్చి బెడ్‌పై కూర్చుంది. రూంలోకి ఎవరో వచ్చిన అలికిడి విన్న శరత్, పాపను చూసి, షైనీ ఇలా రా ఏమైందమ్మా అన్నాడు. పాప దిగులుగా వచ్చి అమ్మ నాతో మాట్లాడటం లేదు నాన్న అని అంది. ఏమైందిరా అంటే, తెలియదు మూడీగా ఉందని చెప్పింది. పదా అడుగుదామని పాపని వీపుపై ఎక్కించుకొని వాళ్ళ భార్య దగ్గరికి వెళ్లాడు. తన భార్య కిచెన్‌లో అటువైపు తిరిగి వంట చేస్తూ ఉంది. తన కదలికలు గమనించిన శరత్‌కి ఆమె కొంచెం కోపంగా ఉందని అర్థమై చిన్నగా తలపై తట్టాడు. వెనక్కి తిరిగి చురుగ్గా చూసి మళ్ళీ వంట పనిలో నిమగ్నమైంది. మళ్లీ తట్టగానే వెనక్కి తిరిగి చూసిన, వెంటనే షైనీ డిస్టర్బ్ చేయకు, అమ్మ పనిచేస్తుంది అనగానే పాప నవ్వింది. మళ్లీ వెంటనే ఆమె తన పనులలో తను నిమగ్నం అవ్వగా, హలో మేడం ఏమైంది? ఎవరి మీద కోపం వంట మీద చూపిస్తే ఇక్కడ మేము బలి అవుతాం అని నవ్వగానే ఇంకా కోపంగా చూసి స్టవ్ కట్టేసి వెనక్కి వెళ్ళింది. శరత్ వెనక్కి వెళ్లి ఆమె చేయి పట్టుకుని రూమ్‌లోకి తీసుకొని వెళ్లి ఆమెను కూర్చోబెట్టి ఏమైంది అని అడిగాడ. మాట్లాడలేదు మళ్ళీ తన చేతిని చేతిలోకి తీసుకొని నెమ్మదిగా అడగగానే ఆమె గత మూడు రోజుల నుండి సంజీవన్న ఇంటికి వెళ్దామంటే ఏదో పనిమీద తిరుగుతున్నారు. ఈరోజు వెళ్దాం అని చెప్పి ఇప్పుడు ఖాళీగా కూర్చుని ఉన్నారు. అది తలుచుకొని బాధనిపించింది అనగానే అప్పుడు అతనికి గుర్తొచ్చింది. ఐదు రోజుల ముందు సంజీవ్ అన్నకు యాక్సిడెంట్ అయింది. చూడడానికి వీలు కుదరక ఈరోజు వెళ్దాం అని చెప్పాడు. కానీ అతనికి జిబిఎస్ ఉందని మర్చిపోయాడు. రేపు మళ్ళీ ఆఫీస్, చర్చి, ఇల్లు అని తిరగాలి కానీ ఎలా? తాను కూడా ఎప్పటినుండో వెళ్దామని అనుకుంటున్నాడు. కారణం సంజయ్ అన్న అతను స్టూడెంట్‌గా ఉన్నప్పుడు నుండి తన మెంటార్. ఈ మధ్య అసలు కలవడం కుదరలేదు. మరి ఇప్పుడు ఎలా? ఈరోజు జిబియస్ కూడా ఉందని అనుకుంటుండగా వెంటనే ఒక ఆలోచన వచ్చి వెంటనే రెడీ అవ్వు వెళ్దామని అన్నాడు. నవ్య ఆనందంగా తాను రెడీ అయి, పాపని కూడా రెడీ చేసింది. శరత్ ఆలోచన ఏమిటంటే సంజీవ్ అన్న దగ్గర వెళ్లి రోజంతా గడిపితే బైబిల్ స్టడీ వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది తన తప్పు కాదు అని అతను భావించాడు.

* * * * * *

వెంటనే శరత్ మరియు నవ్య వాళ్ళ పాపతో బయలుదేరారు సంజీవ్ అన్న, దీప్తి అక్కను కలిశారు. దారిలో ఫ్రూట్స్ కూడా తీసుకొని వచ్చారు. వారి

ని చూసిన వెంటనే సంజయ్ అన్న, దీప్తి అక్క చాలా ఆనందపడ్డారు. దీప్తి అక్క నవ్యని, పాపని తీసుకుని కిచెన్‌లోకి వెళ్ళింది సంజయ్ అన్నతో శరత్ మాట్లాడడం ప్రారంభించాడు

ఇప్పుడెలా ఉన్నారు అన్న

బాగుంది తమ్ముడు! మీరు ఎలా ఉన్నారు?

బాగున్నాం అన్న! డాక్టర్స్ ఏమన్నారు?

ఒక వారం రోజులు రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది అన్నారు తమ్ముడు.

అవును అన్న! మరి తమ్ముడు, చెల్లి ఎలా ఉన్నారు తమ్ముడు పెళ్లి ఎప్పుడు అని అనుకుంటున్నారు...

వారు బాగున్నారు తమ్ముడు. పెళ్లి ఎప్పుడు అనేది దేవుడిని అడిగి ఆయన చిత్రం కనుక్కొని ముందుకు వెళ్లాలి. ఇంకేంటి విశేషాలు జీవితం ఎలా ఉంది

ఏదో అలా అలా బిజీ బిజీగా గడుస్తుంది అన్న.

అవును, కనీసం మాట వరసకు కూడా నువ్వు దొరకడం లేదు ఎప్పుడైనా ఎక్కడైనా ఇజియఫ్‌లో కానీ బిబియస్‌లో కానీ కనీసం క్యాంప్‌లో అయినా మాట్లాడదాం అన్నా కానీ కష్టం అవుతుంది. కలిసేలోపే ఇలా పలకరించి అలా వెళ్ళిపోతున్నావు.

అదేం లేదన్న. కొంచెం బిజీగా ఉంటున్నాను. ఇంట్లో నవ్య పాప మాత్రమే ఉంటారు కదా. వాళ్ళని ఒంటరిగా వదిలిపెట్టి ఎక్కడికి వెళ్ళను. అలానే నాకు తీరిక కూడా దొరకడం లేదు.

సరే! మరి ఆత్మీయంగా ఎలా ఉన్నావ్? క్వయిట్ టైం, ప్రేయర్ లైఫ్ ఎలా ఉంది?

అంతా బాగానే ఉందన్న. కొన్నిసార్లు జిబియస్‌కు సమయం కుదరడం లేదు

మరి నీ యంపిసి ఎలా ఉంది? నీ మెంటర్ సంగతి ఏమైంది?

నా యంపిసి రవి తమ్ముడు చూసుకుంటున్నాడు అన్న. ఇక మెంటిని కలవడానికి కూడా సరిగా టైం దొరకడం లేదు. నేను ఫోన్ చేసి టైంలో తమ్ముడు హాస్టల్లోనూ కాలేజీలోనే ఉంటున్నాడు లేకపోతే అతను ఫోన్ చేసే సమయంలో నాకు కాళీ దొరకడం లేదు.

ఇవి రెండు చాలా ఇంపార్టెంట్ తమ్ముడు. దాన్ని రూల్స్‌లా కాకుండా వాళ్ల నీడ్స్‌లా చూస్తే నువ్వు దాన్ని అర్థం చేసుకోగలుగుతావు. కొన్ని రోజులు ముందు విద్యార్థి వెలుగులో మన స్టాన్లీ అన్న రాసిన ఒక ఆర్టికల్ చదివావా నీ భుజాన్ని ఇవ్వవా? అది ఎలా అనిపించింది.

చదవలేదు అన్న! కానీ నవ్య చెప్పింది చాలా బాగుందని. అది చదివిన వెంటనే ఆ సాయంత్రమే తన మెంటిని కలవడానికి వెళ్ళిపోయింది. ఈ వారం ఆ చెల్లిని మన ఇంటికి ఆహ్వానించింది కూడా.

మంచిది తమ్ముడు! కానీ నువ్వు చేసేది తప్పు. ఇలాంటివి చిన్న చిన్న విషయాలే అనిపించొచ్చు కానీ వారి జీవితంలో అది పెద్ద మార్పుకు దారి తీస్తుంది. ఆర్టికల్ చదివిన వెంటనే నేను కూడా సవాల్ చేయబడ్డాను. అంతవరకు ఫోన్లో మాత్రమే కాంటాక్ట్‌లో ఉన్న. నాకు ఆరోగ్యం బాగున్న బాగా లేకున్నా సమయం దొరికిన దొరకకపోయినా వారంలో ఒక్కసారైనా నా మెంటిని కలవడానికి ప్రయత్నిస్తున్నాను. అది సరే మరి నీ ఆత్మీయ ఎదుగుదల ఎలా ఉంది?

అది కొంత నెమ్మదిగా ఉందన్న. కానీ ఇంకా సంతృప్తికరంగా నేను జీవించడం లేదని నాకనిపిస్తోంది దేవునితో సరైన సంబంధం కలిగి ఉండి కూడా చాలా కాలం అవుతుంది.

మరి నీ సమస్య నీకు తెలుస్తున్నప్పుడు కూడా నువ్వు ఎందుకు దాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు తమ్ముడు?

నాకు ఎక్కువ టైం దొరకడం లేదన్న. ప్రతి ఒక్కటి ఇంపార్టెంట్‌గానే కనిపిస్తున్నాయి. దేనిపై కాన్సంట్రేషన్ చేయాలో అర్థం చేసుకోలేకపోతున్నాను. దేవుని దగ్గర ఎన్నో కొత్త నిర్ణయాలు తీసుకున్నాను కానీ వాటిలో దీన్ని సరిగా పాటించడం లేదు.

నువ్వు అనేది నిజమే కానీ దేవుని దగ్గర తీసుకున్న నిర్ణయాలు లోకంతో పోల్చి చెప్పకూడదు. దేవుని నువ్వు ఎలా అయితే చూస్తావో అలా లోకాన్ని చూడలేం. అలా చూసినప్పుడే రెండింటిలో మనం దేన్ని నిర్లక్ష్యం చేసిన, మనకు తప్పనిపించదు. నువ్వు దేవున్ని, లోకాన్ని కలిపి చూడకు. రెండు వేరు వేరు. అలానే ఇక నీ విషయానికి వస్తే నువ్వు దేవునితో పలాన పని చేస్తాను, దానిపై నేను స్థిరంగా నిలిచి ఉంటాను, ఫలానా నిర్ణయాలు తీసుకుంటున్నాను అని ఎప్పుడైతే ప్రార్థన చేస్తామో, అది దేవునికి మాట ఇచ్చినట్లు. అదే దేవుడితో నిబంధన చేయడం. దాన్ని తూచా తప్పకుండా పాటించాలి. దానికంటూ సమస్యలు, ఆటంకాలు వస్తాయి. కానీ నువ్వు మాటిచ్చింది దేవునికి అన్న విషయాన్ని మర్చిపోగూడదు. పాత నిబంధనలో చూసినట్లయితే, తానిచ్చిన మాటపై దేవుడు ఎంత స్థిరంగా ఉన్నాడో గుర్తించగలుగుతాం. అప్పటి కాలంలో తాను ఇచ్చిన మాట నెరవేర్చుకోవడానికి కొన్నిసార్లు తనకి ఇష్టం లేకపోయినా, తన ప్రేమించిన ప్రజల్ని చంపవలసి వచ్చింది. ఇశ్రాయేలీయులని ఎంత శ్రమలు పెట్టడం

మనము చూస్తూ ఉన్నాం. వాటిని శ్రమలు అనడం కన్నా, పరీక్షలు అనడం బాగుంటుందేమో. తాను తీసుకున్న నిర్ణయాల్లో పర్యవసానం ఎలాంటిది అన్నది నోవహు కాలంలో చూశాడు. కాబట్టి, తర్వాత నుండి ఆయన చేసుకున్న నిబంధన మీద నిలిచి ఉండి, నోవాహు కాలం కన్నా ముందు వచ్చిన దానికన్నా ఎక్కువ పాపాలు ఇప్పటికీ ఉన్నప్పటికీ వాటికి శిక్షగా మనిషిని ఏమీ చేయడం లేదు. కారణం, ఆయన ఇచ్చిన మాటపై నిలబడ్డాడు. ఇక ఆయన తట్టుకోలేని పరిస్థితి వచ్చింది కాబట్టి, తనంతట తానే వచ్చి, ఆ పాపాలకు శిక్ష అనుభవించి వెళ్ళాడు. లేకపోతే ఆయన గురించి మాట్లాడుకోవడానికి మనం అనేవాళ్లం అసలు పుట్టే వాళ్ళము కాదు. ఇక నీ సమస్యకు కొన్ని ఆటంకాలు అంటున్నావు కదా అవి ఏమైనా ఒక రెండు మూడు చెప్పు.

అన్న సమయాన్ని నేను కేటాయించలేకపోతున్నాను అన్న. చాలా వరకు బిజీగా ఉంటున్నారు. యంపిసి విషయంలో కావచ్చు, బైబిల్ స్టడీస్ విషయంలో కావచ్చు, కొన్నిసార్లు ఫ్యామిలీకి కూడా టైం ఇవ్వడం కుదరడం లేదు. నేను ఎన్నో ప్లేస్‌లో ఇచ్చిన మాటలను బట్టి నేను కలిగి ఉన్న కమిట్‌మెంట్స్ బట్టి నేను వాటికే సమయాన్ని కేటాయించాల్సి వస్తుంది.

తమ్ముడు! నేను అదే చెప్తున్నాను. నువ్వు దేవునికి పని కన్నా ప్రాముఖ్యంగా ఇతర వాటిని, లోకాన్ని చూస్తున్నావు. కాబట్టే, నీకు ఇన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. దేవుని పని చేయనందుకు సమస్యలు అని చెప్పడం లేదు. ఏది కరెక్టు, ఏది కరెక్ట్ కాదు, ఏది అవసరమో, ఏది అనవసరమో గుర్తించలేని పరిస్థితిలో నీవు అన్ని ఒకే పంతాలో చూస్తూ చేస్తూ వెళ్తున్న దానివల్ల నీకీ సమస్యలు.

చివరగా నువ్వు బిజీగా ఉండడం వలన దేవుని దగ్గర తీసుకునే నిర్ణయాల్లో కూడా ఏకాగ్రత కలిగి ఉండట్లేదు అని చెప్తున్నావు కదా. బిజీ అనే పదానికి అర్థం తెలుసా.

"తెలుసు అన్న బీయింగ్ అండర్ సాటన్ యొక్".

నువ్వు ఏ పనికైనా బిజీ అని చెప్పొచ్చు కానీ, దేవుని పనికి బిజీ అని చెప్తున్నావంటే దేవుని విడిచిపెట్టి అపవాదికి సమయాన్ని కేటాయిస్తున్నావని అర్థం. నువ్వు దేవునిలో ఎదగాలంటే నిన్ను నీవు నలుగు కొట్టుకోవడానికి సిద్ధపడాలి. అది ఎలా అయినా సరే. రోమా పత్రిక 12వ అధ్యాయం రెండవ వచనంలో ఇలా ఉంటుంది. "మనసు మారి నూతన మగుట వలన రూపాంతరం పొందండి" నూతన పరచబడటానికి దేవుడు మనకు సూచనలు ఇస్తూ ఉంటాడు. కానీ, నువ్వే గుర్తించు లేక వాటిని నిర్లక్ష్యం చేసి ఉంటావు.

ఎలా అన్న?

దేవుని తలంపులను నువ్వు ఎప్పుడైతే లోకంతో పోల్చున్నావో లేకపోతే లాజికల్‌గా, ప్రాక్టికల్‌గా ఆలోచిస్తున్నావో అవి దేవుని తలంపులనే ఆలోచన నీలో కలగడం మానేస్తుంది. దేవునితో ఒక నిబంధన చేశావు అంటే దానికి కట్టుబడి ఉండే విధంగా నిన్ను నీవే మెంటల్‌గా, ఫిజికల్‌గా ట్రైన్ చేసుకుంటూ ఉండాలి. అలానే నీతోటి వారికి కూడా దాని యొక్క ప్రాముఖ్యతని వారు గుర్తించే విధంగా నువ్వు తెలియజేపి, నీకు దాని యొక్క ఆవశ్యకత ఎంత ఉందనేది వారికి తెలియజెప్పాలి. అలాంటి సమయంలో నీవు పడిపోయినా, నిన్ను తిరిగి లేపడానికి నీతోటి వారు రెడీ ఉంటారు. అది నీ భార్య కావచ్చు, నీ మెంటర్ కావచ్చు, మీ సహోదర సహోదరులు ఎవరైనా కావచ్చు. కానీ, దాని ప్రాముఖ్యతను గుర్తించినప్పుడు మాత్రమే దానిపై క్రమశిక్షణ కలిగి, శ్రద్ధ చూపించ గలంగుతాం. దానివల్ల ఉపయోగాలు నీకు కూడా తెలంసు. నీవు ఆత్మీయంగా ఎదిగితే దాని వలన నీకు ఉపయోగం ఉంటుంది. ఆశీర్వదించబడతున్నావని గుర్తించినప్పుడు నిన్ను బట్టి నీ తోటి వారు నీ చుట్టూ ఉన్నవారు కూడా ఆశీర్వదించ బడతారు.

ఇలాంటిది నేను నా కాలేజ్ టైంలో ఎన్నో చూశాను. నేను రోజు కాలేజీకి వెళ్లిన వెంటనే నా స్టడీ బెంచ్ దగ్గర కూర్చుని, ముందు ప్రార్థించిన తర్వాతనే నా రోజువారి కార్యక్రమాన్ని మొదలుపెట్టేవాడిని. అలా కొన్ని రోజులు మా ఇంగ్లీష్ సార్ నన్ను చూసాడు. కొంతకాలం తర్వాత నేను ఆలస్యంగా వచ్చినా కానీ నాకోసం ఎదురు చూడటం మొదలంపెట్టాడు. ఒక రోజు నేను అలానే వచ్చి ప్రార్థన కన్నా ముందు నా స్నేహితులతో మాట్లాడుతుంటే, అతన్ని బెదిరించి, ముందు నువ్వు నీ ప్రార్థన ముగిస్తే మనం క్లాస్ స్టార్ట్ చేద్దామని చెప్పాడు. నాలో ఉన్న మార్పు నేను తెలియచెప్పకుండా, నా చుట్టూ ఉన్నవారు గుర్తించారు. అలాంటి మార్పు నీలో కలిగినప్పుడే నువ్వు ఎదుగుతున్నావని అర్థం. దానివల్ల ప్రయోజనం అనేది నీతో పాటు నీతో చుట్టూ ఉన్న వారికి కూడా ఉంటుంది.

అవునా అన్న! మీ సాక్ష్యం నేను ఇంతకుముందు నా స్టూడెంట్ లైఫ్‌లో ఉన్నప్పుడు కూడా విన్నాను. అది నాకు ఎంతో ఛాలెంజింగ్‌గా అనిపించింది. కానీ ఇప్పుడున్న పరిస్థితులకు అది సరిపోతుంది అంటారా.

శరత్ మనం ఎప్పుడైనా ఇతరుల సాక్ష్యాన్ని బట్టి లేకపోతే ఇతరులను నడిచిన మార్గాన్ని బట్టి చూడకూడదు. దేవుడు మనకు బోధించిన మార్గాన్ని బట్టి చూడాలి. ప్రతి ఒక్క సమస్యకి పరి శుద్ధ గ్రంథం మాత్రమే పరిష్కారం చూపించగలదు. ఇప్పుడు మేమందరము సలహాలు నీకు ఇస్తున్నాము అంటే, మేము ఆ మార్గంలో నడవడానికి మాకు దారి చూపింది దేవుని వాక్యం మాత్రమే. కీర్తనలు 119:105, "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది." అన్నట్లుగా మనము ఏది సరైన మార్గం అని ఎంచుకునే ఆ వివేకాన్ని, వివేచనని, అవకాశాన్ని దేవుడు మనకు అనుగ్రహిస్తాడు. అదే దేవుని చిత్తాన్ని తెలుసుకోవడం అని కూడా మనమంటాం.

నేను తీసుకునే నిర్ణయం నాకు చాలా ఉపయోగకరమైందన్న. అందుకే దేవుని దగ్గర రోజు ప్రార్థిస్తున్నాను. కానీ ఆ సమస్యను జయించలేకపోతున్నాను. నువ్వు ప్రార్థించడం కరెక్టే. ప్రయత్నించడం కరెక్టే. కానీ, నీకు సవాలుగా మారింది ఏమిటి అంటే నీ తలంపులే. నీ తలంపులే నీ విశ్వాస ప్రవర్తనని నిర్ణయిస్తాయని విషయాన్ని నువ్వు గుర్తుంచుకో. ఒంటరిగా ఉన్న పౌలు చెరసాలలో ఉన్నప్పుడు లోకానుసారమైన తలంపులె న్నో వచ్చి ఉండొచ్చు. కానీ, ఆ సమస్యలిన్నిటిని తాను మరిచిపోయి చెరసాలలో దేవుని స్తుతించగలిగాడంటే దేవునితో సరైన సంబంధాన్ని కలిగి ఉండడమే. మనల్ని ఎక్కువగా మనం వేటితో నింపుకుంటామో అదే మనలో వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయి. నీవు పాపంతో, చెడు తలంపులతో, చెడు ఆలోచనలతో నింపుకుంటే చెడే నీపై ఎక్కువ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంది. నువ్వు ఒక యోసేపులా ఉండాలి అనుకుంటే సమస్య వచ్చినప్పుడు పారిపోవడమే కాకుండా, పరిష్కారం దొరికేంతవరకు ఓర్పుతో నిరీక్షించడం కూడా తెల ుసు కోవాలి. నేర్చుకోవాలి. దేవునిలో ఎదగడం అన్నది ఒక్కరోజులో అయ్యే పని కాదు. అది నిరంతర ప్రక్రియ. అది మన చివరి వరకు సాగుతుంది. కానీ, మనం ఆయనతో చేసుకున్న నిబంధన అనేది దాన్ని ఆయన చిత్తంలో చేరుకోవడానికి ఒక సరైన మార్గం.

నాకు అర్థమైంది అన్న. నా ముందున్న చిన్న రాయి- ని కంటికి దగ్గరగా పెట్టుకుని కొండగా భావించారు. నా ముందున్న సమస్యలు దేవుని దృష్టిలో చాలా చిన్నవి. అవి ఆయన చేతికి అప్పగిస్తే, ఆయన పనికి ఆటంకంగా ఉన్న ఏదీ కూడా నాకు ఆటంకంగా కనిపించదు అనే విషయాన్ని గుర్తించాను. కానీ మీకు ఒక విషయం చెప్పాలి అన్న. చెప్పు తమ్ముడు

ఈరోజు మీతో సమయాన్ని గడిపితే నేను జిబియస్ నుంచి తప్పించుకోవచ్చు అని ఒక ఆలోచనతో కూడా ఇక్కడికి వచ్చాను. కానీ, అది తప్పని నాకు అర్థమవుతుంది. మీరు నాకు కొంత సమయం ఇస్తే నేను వెళ్లి బైబిల్ స్టడీ తీసుకొని వచ్చేస్తాను.

తమ్ముడు మనలోని ప్రతి ఒక్క చెడు, మన ఆలోచన మాత్రమే కాదు అపవాది యొక్క ప్రణాళిక కూడా అనే విషయాన్ని మనం గుర్తించాలి. దాని విషయంలో నువ్వు బాధపడాల్సిన అవసరం ఏమీ లేదు కానీ బైబిల్ స్టడీకి ప్రిపేర్ అయ్యావా?

ఇక అవసరం లేదన్న. నేను ప్రిపేర్ అవలేదు అనే విషయం నాకు తెలుసు. కానీ మీతో గడిపిన ఈ సమయం నేను దేవునితో దూరంగా ఉండడానికి నాలో నేను ఎన్ని అడ్డుగోడల్ని నిర్మించుకున్నానో అర్థమైంది. ఇకపై అలా ఉండకుండా చూసుకుంటాను. ఈరోజు మాత్రం మీతో కలిగి ఉన్న సహవాసం, నేను నేర్చుకున్న విషయాలు, ఉదయం దేవుడు క్వయిట్ టైంలో నాతో మాట్లాడిన విషయాలన్నీ కలిపి తమ్ముళ్ళ సమస్యల్ని వినడానికి కేటాయిస్తాను. ఈరోజు బైబిల్ స్టడీ కన్నా ముందు నా మెంటీర్ బాధ్యతని నిర్వహించాలనుకుంటున్నాను.

కచ్చితంగా తమ్ముడు! దేవుడు ప్రతి క్షణం మనకు తోడై ఉంటాడు. నీకు ఎటువంటి సహాయం కావాల న్నా అన్ని సమయాలలో మేము తోడుంటామన్న విషయాన్ని మాత్రం మరచిపోకు.

ఇక బయలుదేరుతాను అన్నా.

తమ్ముడు నువ్వు బైబిల్ స్టడీ వెళ్లి వచ్చి లోపు మీకు డిన్నర్ ప్రిపేర్ చేస్తాను. త్వరగా వచ్చేయాలి మరి అని దీప్తి అక్క చెప్పారు.

మీకెందుకు అక్క ఇబ్బంది నేను త్వరగా ఇంటికి వెళ్లి చేసుకుంటాం.

అదేంటి తమ్ముడు ఓపెన్ హోంని అలా వదిలేయడం కరెక్ట్ కాదు. నువ్వు త్వరగా వెళ్తే బాగుంటుంది. అక్కడ తమ్ముళ్లు నీకోసం ఎదురు చూస్తూ ఉంటారు. నువ్వు వచ్చేవరకు చెల్లిని, పాపని ఏక్కడికి పంపేది లేదు అని దీప్తి అక్క స్థిరంగా చెప్పారు.

అది విన్న శరత్ చిన్నగా నవ్వి, తన పాత రోజులన్ని జ్ఞాపకం చేసుకుంటూ, ఇకపై ఆత్మీయ పోరాటంలో, దేవునితో చేసుకున్న నిబంధన విషయంలో ఎలా ఉండాలని ఒక దృఢమైన నిర్ణయంతో ముందుకు వెళ్ళాడు.

**– డి.అజయ్, నిర్మల్**

**యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించుట**

నేను 1972లో సండేస్కూల్‌లో ప్రభువైన యేసుక్రీస్తును నా రక్షకునిగా అంగీకరించాను. బైబిల్‌లో ఒక కుష్ఠ రోగి కనికరం కోసం ప్రభువును వేడుకున్నప్పుడు వానిని కనికరించి ముట్టి శుద్ధి చేసిన సంఘటన తెలుసుకున్నప్పుడు (మార్కు 2:40-42), ఆయన నా పాప రోగమును బాగు చేసి పరలోక రాజ్యము ఇస్తాడన్న సత్యమును నమ్మి రక్షణ పొందాను.

**ఇయు పరిచయం**

యంఎస్సీ (కెమిస్ట్రీ) చదివిన నేను 1982లో నిజామాబాదులోని కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరాను. నేను హాజరవుతున్న సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ బ్రదర్ ప్రభాకర్ రావు గారితో బి.జే.లాజరస్ గారికి పరిచయం ఏర్పడడం, తరువాత ప్రార్థన మందిరానికి వచ్చి, విద్యార్థుల పరిచర్యను గూర్చిన అవగాహన కలిగించడం, అక్కడే బైబిల్ స్టడీస్ ప్రారంభించడం జరిగింది. అదే సమయంలో హైదరాబాద్ ఇయు నిజామాబాద్‌ను కాంటాక్ట్ సెంటర్‌గా తీసుకొని బ్రదర్ వినయ్ కుమార్ మరియు బ్రదర్ మొండితోక సుధాకర్ సందర్శిస్తూ మమ్ములను బలపరుస్తూ వచ్చారు.

**ఇసి క్యాంపు ఏర్పాటు**

1983లో ఇసి క్యాంప్ ఏర్పాటు చేశాం. భారీ వర్షాలకు రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయినప్పటికీ దేవుడు కృప చూపించాడు. జోషి.కె.రాయ్ అన్న, ఎ.యస్.ఐజక్ అన్న వాక్య పరిచర్య చేశారు. ఆ క్యాంపులో చాలామంది విద్యార్థులు ప్రభువును అంగీకరించారు.

**దర్శనాన్ని అందిపుచ్చుకొనుట**

1983లో కుటుంబముగా జనగాంలో జరిగిన డిటి క్యాంపుకు అటెండ్ అయ్యాం. జూలియస్ అన్న, అగస్టీన్ అన్న వాళ్ళ ద్వారా దేవుడు మాతో మాట్లాడి విద్యార్థుల పరిచర్య విషయంలో స్పష్టమైన దర్శనాన్ని ఇచ్చాడు. బాయ్స్‌కు నిజామాబాద్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో, గార్ల్స్‌కు మా గృహములో బైబిల్ స్టడీస్ జరుగుతూ ఉండేవి. బ్రదర్ ఇమ్మానియేల్ చర్చిల్, జార్జ్ టీచర్ మరియు యూనిస్ అక్క వాళ్ళు పరిచర్యలో సహకారంగా ఉండేవారు. 1984లో డిటి క్యాంప్ నిర్వహించడం జరిగింది. తద్వారా ఎంతోమంది విశ్వాస విద్యార్థులు స్థిరపరచబడి పరిచర్య విస్తరించింది.

**పరిచర్యలో సహకారిగా**

1984 సెప్టెంబర్‌లో ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా జాయిన్ అయ్యాను. యుఇయస్ఐ ద్వారా నేర్చుకొనిన క్రమమును అనుసరించి 1984లో విశ్వాస ప్రకటన (Faith declaration) చేయగలిగాను. ప్రారంభ దినాలలో నేను, సహోదరులు రవీంద్రనాథ్ మరియు అప్పారావు కలిసి అదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, నిర్మల్, సిర్పూర్ కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, లక్షెట్టిపేట్‌లలో బైబిల్ స్టడీలను ప్రారంభించి కొనసాగించడంలో దేవుడు సహాయము చేశాడు. తదుపరి పరిచర్యను ముందుకు తీసుకువెళ్లడంలో సహోదరులు సామ్యూల్ దయానిధి మరియు స్టాన్లీ జోన్స్‌లను దేవుడు వాడుకున్నాడు.

1989లో కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ట్రాన్స్‌ఫర్ అయ్యాను. అక్కడ కూడా పరిచర్యను ప్రారంభించడానికి దేవుడు సహాయం చేశాడు.

1996లో వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పట్టణమునకు ట్రాన్స్‌ఫర్ అయ్యాను. అక్కడ బైబిల్ స్టడీస్ ప్రారంభించడానికి గ్లోరీ లెక్చరర్ గారు తమ గృహాన్ని ఇచ్చారు.

2008లో హనుమకొండలోని గవర్నమెంట్ పింగిలి డిగ్రీ కళాశాలలో జాయిన్ అయ్యాను. నేటి వరకు లోకల్ పరిచర్యలో సహకారిగా ఉండే కృపను దేవుడు అనుగ్రహించాడు.

**విద్యార్థులకు సలహా**

నేటి ఇయు విద్యార్థులు సహవాసానికి ప్రాధాన్యత, బైబిల్ స్టడీస్‌కు సమయం ఇవ్వడానికి ఇష్టపడాలి. క్వయిట్ టైం, పిబియస్ చేసుకునే విషయంలో శ్రద్ధ తగ్గకుండా చూసుకోవాలి. ఆత్మీయ, కెరీర్ అవసరాలు తీర్చుకోవడానికి సీనియర్స్ మరియు గ్రాడ్యుయేట్స్ యొక్క సలహాలు తప్పక తీసుకోవాలి.

- తాళ్ళ దేవిడ్,
సీనియర్ గ్రాడ్యుయేట్, వరంగల్

# Singular Nouns and Plural Nouns

## Singular Nouns

Nouns can be singular or plural. When you are talking about one person, animal, place, or thing, use a singular noun.

These are also singular nouns:

| | |
|---|---|
| an airplane | a letter |
| a bicycle | a map |
| a boy | a photograph |
| a bus | a refrigerator |
| a comb | a slide |
| a girl | a swing |
| a key | a van |

Use a or an before singular nouns. Use an before words beginning with vowels (a, e, i, o,u).

For example, say:

| | |
|---|---|
| an axe | an igloo |
| an egg | an orange |
| an envelope | an umbrella |
| an ice cream | an uncle |

But some words don't follow this rule. For example, use a (not an) before these words that begin with u:

| | |
|---|---|
| a uniform | a university |

Use a before words beginning with the other letters of the alphabet, called consonants.

For example, say:

| | |
|---|---|
| a basket | a rainbow |
| a bowl | a monster |
| a car | a pillow |
| a hill | a watch |
| a house | a zoo |

But some words don't follow this rule. For example, use an (not a) before these words that begin with h:

an heir
an honor
an hour

## Plural Nouns

When you are talking about two or more people, animals, places, or things, use plural nouns. Most nouns are made plural by adding -s at the end.

| Singular | Plural |
|---|---|
| bird | birds |
| broom | brooms |
| camel | camels |
| desk | desks |
| doll | dolls |
| egg | eggs |
| flower | flowers |
| fork | forks |
| game | games |
| lamb | lambs |
| nest | nests |
| pen | pens |
| photo | photos |
| shirt | shirts |
| spoon | spoons |

When the last letters of singular nouns are ch, sh, s, ss or x, you usually add -es to form the plural.

| Singular | Plural |
|---|---|
| beach | beaches |
| branch | branches |
| box | boxes |
| bush | bushes |
| church | churches |
| dish | dishes |
| dress | dresses |
| sandwich | sandwiches |
| witch | witches |

Nouns like these are made plural by changing y to i, and adding -es.

| Singular | Plural |
|---|---|
| baby | babies |
| cherry | cherries |
| diary | diaries |
| dictionary | dictionaries |
| fairy | fairies |
| family | families |
| fly | flies |
| lady | ladies |
| library | libraries |
| puppy | puppies |
| story | stories |
| strawberry | strawberries |

What if there is a vowel before the y? In that case, add -s to form the plural.

| Singular | Plural |
|---|---|
| chimney | chimneys |
| cowboy | cowboys |
| day | days |
| donkey | donkeys |
| jersey | jerseys |
| kidney | kidneys |
| monkey | monkeys |
| toy | toys |
| trolley | trolleys |
| valley | valleys |

If a noun ends in -f, you often change f to v, and add -es.

| Singular | Plural |
|---|---|
| calf | calves |
| loaf | loaves |
| elf | elves |
| shelf | shelves |
| half | halves |
| thief | thieves |
| leaf | leaves |
| wolf | wolves |

Often nouns that end in -f, just need -s to form the plural.

| Singular | Plural |
|---|---|
| chef | chefs |
| handkerchief | handkerchiefs |
| chief | chiefs |
| roof | roofs |
| cliff | cliffs |
| sheriff | sheriffs |

For some words that end in -f, the plural can be spelled in two different ways.

| Singular | Plural |
|---|---|
| dwarf | dwarfs or dwarves |
| hoof | hoofs or hooves |
| scarf | scarfs or scarves |

With some words that end in -fe, you change f to v, and add -s.

| Singular | Plural |
|---|---|
| Knife | knives |
| life | lives |
| wife | wives |

If a noun ends in -o, you just add -s to form the plural.

| Singular | Plural |
|---|---|
| a hippo | hippos |
| a video | videos |
| a zoo | zoos |

But with some nouns that end in -o, you add -es to form the plural.

| Singular | Plural |
|---|---|
| a tomato | tomatoes |
| a potato | potatoes |
| a hero | heroes |

With some nouns that end in -o, you can add either -s or -es to form the plural.

| Singular | Plural | Plural |
|---|---|---|
| a mango | mangoes | mangos |
| a mosquito | mosquitoes | mosquitos |
| a zero | zeroes | zeros |
| a buffalo | buffaloes | buffalos |

Some plural nouns don't follow the -s rule. They don't end in -s, -es, -ies or -ves. Instead, the word changes form.

| Singular | Plural |
|---|---|
| child | children |
| man | men |
| ox | oxen |
| tooth | teeth |
| woman | women |

Some plural nouns are the same as the singular noun.

| Singular | Plural |
|---|---|
| bison | bison |
| deer | deer |

Some nouns are always plural.

| | |
|---|---|
| pants | scissors |
| pajamas | sneakers |
| shorts | slippers |
| trousers | stockings |
| sandals | |

You can make these plural nouns singular by using a pair of:

a pair of binoculars
a pair of spectacles
a pair of goggles
a pair of jeans
a pair of shorts
a pair of pliers

**Exercise 1**

Do you add -s or -es to these singular nouns to make them plural? Write your answers on the lines.

desk, basket, class, peach, comb, belt, mug, taxi, bus, box

# నోటిఫికేషన్స్

## ఐఐటీ, తిరుపతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)- తిరుపతి తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. అసిస్టెంట్ ప్రొఫెసర్-111 (గ్రేడ్ 1,11)
2. అసోసియేట్ ప్రొఫెసర్
3. ప్రొఫెసర్

**విభాగాలు:** కెమికల్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్

**విద్యార్హతలు**: పీజీ, పీహెచ్.డీతో పాటు టీచింగ్, రిసెర్చ్ విభాగంలో పని అనుభవం.

**దరఖాస్తుకు చివరి తేదీ:** 29-02-2024

**వెబ్సైట్:** https://iittp. ac. in/recruitment

## వైల్డ్‌లైఫ్ ఇన్స్టిట్యూట్లో ఎమ్మెస్సీ

దేహ్రాదూన్లోని వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఎంఎస్సీ (ఫ్రెష్ వాటర్ ఎకాలజీ అండ్ కన్జర్వేషన్) కోర్సు ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

**అర్హత:** లైఫ్ సైన్స్ బ్యాచిలర్ డిగ్రీ (బోటనీ, జువాలజీ, వైల్డ్ లైఫ్ సైన్సెస్/ ఫారెస్ట్రీ సబ్జెక్టుల్లో ఒకటి) లేదా వెటర్నరీ సైన్స్, అగ్రికల్చర్, బయోడైవర్సిటీ అండ్ కన్జర్వేషన్ సైన్స్, సస్టెయినబుల్ డెవలప్మెంట్, బయోటెక్నాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ అనుబంధ సబ్జెక్టుల్లో డిగ్రీ

**వయసు:** మార్చి 30, 2024 నాటికి 25 ఏళ్లు మించకూడదు.

**ఎంపిక:** నెట్ స్కోరు, పర్సనాలిటీ, ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** 30-03-2024.

## వైల్డ్ లైఫ్ సైన్స్‌లో పీజీ

వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఎమ్మెస్సీ (వైల్డ్ లైఫ్ సైన్స్) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

**అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ (లైఫ్ సైన్సెస్, మెడికల్ సైన్స్, ఇంజినీరింగ్, వెటర్నరీ సైన్స్, అగ్రికల్చర్, ఫారెస్ట్రీ, ఫార్మసీ, సోషల్ సైన్సెస్, కంప్యూటర్ సైన్స్).

**వయసు:** మార్చి 30, 2024 నాటికి 25 ఏళ్లు మించకూడదు.

**ఎంపిక:** నెట్ స్కోరు, పర్సనాలిటీ, ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువు:** 30-03-2024.

**వెబ్ సైట్:** https://wii. gov.in/

++++++++

## జనవరి'24 పజిల్ హోషేయ గ్రంథము (1-3 అధ్యాయాలు)

**అడ్డం:**

5. దాని ప్రియునికి 8. యెహోవా 9. నన్ను మరచిపోయి 10.బయలు దేవత 11.యెజ్రెయేలు దినము 13.చాల 14.ఆకోరు శ్రమగల 15.విటకాండ్రు 16.లోఅమ్మీ 18.విల్లును విరుతును

**నిలువు:**

1. వ్యభిచరించియున్నారు 2. యూదావారియెడల 3. బయలు దేవతల 4. ఈ దినముల అంతమందు 6. నిర్భయముగా 7. నిశ్చయముగా 8. యెజ్రెయేలు 12.ప్రేమగా మాటలాడుదును 17.అడవి వలె

**విజేతలు:** 1.బి.మౌనిక, ఓయూ 2.సి.స్వెనెల్ పాల్, కోటి జోన్ 3.ఇ.రంజిత్, కోటి జోన్

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"రాజు భుజించు భోజనమును పానముచేయు ద్రాక్షారసమును పుచ్చుకొని తన్ను అపవిత్రపరచుకొనకూడదని దానియేలు ఉద్దేశించి, తాను అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొనగా దేవుడు నపుంసకుల యధిపతి దృష్టికి దానియేలునకు కృపాకటాక్షమునొంద ననుగ్రహించెను" (దానియేలు 1:8,9). దానియేలు తనది కాని బబులోను దేశములో ఉంటూ తనను అపవిత్ర పరచుకొనకూడదు అనుకొని వాటిని పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొన్నాడు. దానియేలు తన బంధువుల దగ్గర నుండి దూరంగా ఉన్నాడు, తనది కాని దేశములో ఉన్నాడు, వేరే సాంప్రదాయ ప్రజల మధ్య ఉన్నాడు, భాష వేరు, బోధ వేరు కాని బాధ లేదు. చుట్టూ అపవిత్ర ఉంది కాని హృదయము నిండా దేవుని సన్నిధి ఉంది. తన దేవుని కొరకు తాను పవిత్ర పాత్రగా ఉండాలి అని ఉద్దేశించాడు. దానియేలు పవిత్రతను కాపాడుకొనే దిశగా అడుగులు వేస్తూ యధిపతిని వేడుకొన్నాడు. విజయం సాధించాడు. దేవుడు దానియేలుని దీప స్తంభంగా నిలబెట్టాడు. నీవు అడుగులు ఎటువైపు వేస్తున్నావు? నీ కళ్ళు యూట్యూబ్‌కు అంటుకంటబడితే నీ కాళ్ళు అపవిత్రతకు ఆకర్షించబడతాయి. "ఎవడైనను వీటిలో చేరక తన్నుతాను పవిత్ర పరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును. నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితోకూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము" (2 తిమోతికి 2:21).

దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. స్టడీ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అనుమతి లభించిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. పెరిగిన 13 శాతం బడ్జెట్‌కు అనుగుణంగా అన్ని ఇజియఫ్స్ కాంట్రిబ్యూషన్స్‌ను పెంచులాగున
2. స్టడీ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పని అంతటిలో దేవుని సహాయము కొరకు
3. స్టడీ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అవసరమైన రూ. 1.4 లక్షల కొరకు

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs.11 Lacs. | | | |
|---|---|---|---|
| Jan-24 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 8,65,519.00 | Field Staff Salary | 4,64,896.62 |
| Staff Support | 37,280.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,63,318.00 |
| | | Office Staff Salaries | 72,483.78 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 27,766.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Panjab State Support | 10,000.00 |
| | | Gratuity Fund | 19,333.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Repairs & Maintenance | 31,526.16 |
| | | Staff Welfare | 51,475.44 |
| Total | 9,02,799.00 | Total | 9,02,799.00 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 2,34,373.00 | UESI | 2,34,373.00 |

# ఎందుకో నీకీ ప్రేమ!

అసత్యాల ఒడిలో
నిజానికి దూరంగా
నేనొక కలను
మారని, మార్పు కోరని
కఠిన హృదయంతో
నేనొక శిలను
గమ్యం లేని, గట్టు చేరని
లోక సముద్రంలో
నేనొక అలను

కలనైన నన్ను
కల్వరి సిలువతో నిజం చేశావు
శిలనైన నన్ను
నిత్యజీవంతో బ్రతికింపచేశావు
అలనైన నన్ను
సత్యవాక్యంతో స్థిరపరిచావు

నిన్ను చేరలేని నా చీకటిపై
వెలుగువై ప్రసరించావు
నిష్కలంక రక్తాన్ని చిందించి
నీతి వస్త్రంతో అలంకరించావు

పునరుత్థాన శక్తితో
నిత్య నిరీక్షణనిచ్చావు
పనికిరాని నాపై
ఎందుకో నీకీ ప్రేమ!



–ప్రేమలత సదానందం
మంచిర్యాల

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation) Only)